



RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 36 | బుధవారం 17 - 9 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 36 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 17 WEDNESDAY SEPTEMBER 2025 PAGES : 8 Rs :2-00


## లండన్‌లో 150 మంది సీఈఓలతో మంత్రి నారా లోకేశ్ రోడ్ షో

**లండన్‌లో మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలో ఇన్వెస్టర్స్ రోడ్ షో: విశాఖ పార్టనర్‌షిప్ సమ్మిట్-2025కు గ్లోబల్ లీడర్లకు ఆహ్వానం**

**ఏపీలో పెట్టుబడి అనుకూల విధానాలను వివరించనున్న మంత్రి: గత 15 నెలల్లో వచ్చిన రూ.10 లక్షల కోట్ల పెట్టుబడుల ప్రస్తావన**

**హిందూజా, రోల్స్ రాయిస్ వంటి దిగ్గజ సంస్థలతో ప్రత్యేక భేటీలు: రోడ్ షోకు హాజరుకానున్న 150 మందికి పైగా గ్లోబల్ కంపెనీల సీఈఓలు**



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌కు భారీగా పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా, రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ మంగళవారం నాడు లండన్‌లో పారిశ్రామికవేత్తలతో ఉన్నతస్థాయి రోడ్ షో నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న "పార్టనర్‌షిప్ సమ్మిట్-2025"కు ప్రపంచస్థాయి పారిశ్రామికవేత్తలను, పెట్టుబడిదారులను ఆహ్వానించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం.లండన్‌లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరక్టర్స్, పాల్ మాల్ కన్వెన్షన్ సెంటర్‌లో భారత కాలమానం ప్రకారం రాత్రి 11:30 గంటలకు ఈ రోడ్ షో ప్రారంభమవుతుంది. ఈ కీలక సమావేశంలో యూకే డిప్యూటీ హై కమిషనర్ సుజిత్ ఘోష్, టెక్ మహీంద్రా యూరప్ విభాగం అధ్యక్షుడు హర్షుల్ అస్నానీ, ఐసీఐసీఐ బ్యాంకు యూకే సీఈఓ రాఘవ్ సింఘాల్, ఏపీఐఐసీ వైస్ చైర్మన్ అభిషిక్త్ కిశోర్ వంటి ప్రముఖులు పాల్గొంటారు. వీరితో పాటు గ్లోబల్ ఫండ్స్, తయారీ, సేవా రంగాలకు చెందిన సుమారు 150 మంది సీఈఓలు, ఉన్నతాధికారులు హాజరుకానున్నారు.ఈ సందర్భంగా మంత్రి లోకేశ్... రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పరిశ్రమలకు అనుమతులు ఇచ్చే ప్రక్రియను వేగవంతం చేసిన తీరును (స్పీడ్ ఆఫ్ డూయింగ్), పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉన్న విధానాలను వివరించనున్నారు. గత 15 నెలల్లో రాష్ట్రానికి రూ.10,06,799 కోట్ల విలువైన 122 భారీ ప్రాజెక్టులు వచ్చాయని, పరిశ్రమల కోసం లక్ష ఎకరాలతో ఇండస్ట్రియల్ క్లస్టర్లను సిద్ధం చేశామని ఆయన తెలియజేస్తారు. ఈ పెట్టుబడులను రాబోయే ఏడాదిలో రెట్టింపు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని లోకేశ్ స్పష్టం చేయనున్నారు.రోడ్ షోలో భాగంగా మంత్రి లోకేశ్ ఏపీలోని పెట్టుబడి అవకాశాలపై ప్రత్యేక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తారు. హిందూజా, రోల్స్ రాయిస్ వంటి దిగ్గజ సంస్థల ప్రతినిధులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమవుతారు. పోర్టు ఆధారిత పరిశ్రమలు, గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ ఇన్నోవేషన్, ఆధునిక తయారీ రంగాల్లో ఉన్న అవకాశాలను ఆయన ప్రధానంగా ప్రస్తావిస్తారు. ఎరిక్సన్, బ్యాంక్ ఆఫ్ అమెరికా, సైయంట్, లండన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ వంటి సంస్థల ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ట్రేడ్, టెక్నాలజీ, స్థిరమైన అభివృద్ధి వంటి అంశాలపై చర్చించనున్నారు.

## డ్రగ్స్ దందా.. 16,000 మంది విదేశీయులను వెనక్కి పంపనున్న కేంద్రం




న్యూఢిల్లీ :మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమించింది. దేశవ్యాప్తంగా డ్రగ్స్ సంబంధిత కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న సుమారు 16,000 మంది విదేశీ పౌరులను దేశం నుంచి బహిష్కరించేందుకు రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి.నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ) సమర్పించిన నివేదిక ఆధారంగా ఈ భారీ బహిష్కరణ ప్రక్రియకు కేంద్రం శ్రీకారం చుట్టింది. ఇటీవలి కాలంలో మాదకద్రవ్యాల నియంత్రణకు సంబంధించి చేపట్టిన అతిపెద్ద చర్యల్లో ఇది ఒకటిగా నిలవనుంది. డ్రగ్స్ స్మగ్లింగ్ నుంచి రవాణా వరకు వివిధ రకాల నేరారోపణలు ఎదుర్కొంటున్న విదేశీయులను గుర్తించి, వారి జాబితాను ఎన్‌సీబీ సిద్ధం చేసింది.ఈ జాబితాను ఇప్పటికే హోం మంత్రిత్వ శాఖతో పాటు సంబంధిత ఏజెన్సీలకు అందజేసినట్లు సమాచారం. బహిష్కరణకు గురికానున్న వారిలో బంగ్లాదేశ్, ఫిలిప్పీన్స్, మయన్మార్, మలేషియా, ఘనా, నైజీరియా వంటి దేశాలకు చెందిన వారు ఉన్నారు. ప్రస్తుతం వీరంతా దేశంలోని పలు రాష్ట్రాల్లో ఉన్న డిటెన్షన్ కేంద్రాల్లో అదుపులో ఉన్నారు. కొత్తగా అమల్లోకి వచ్చిన వలస చట్టంలోని నిబంధనల ప్రకారం వీరిని వారి సొంత దేశాలకు పంపించే ప్రక్రియను చేపట్టనున్నారు.

## బయటకు సుపరిపాలన, లోపల రెడ్ బుక్ పాలన: గడికోట శ్రీకాంత్ రెడ్డి



అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో 'రెడ్ బుక్ రాజ్యాంగం' నడిపిస్తున్నారని, ఆయన మాటలకు, చేతలకు పొంతన లేదని వైసీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. లా అండ్ ఆర్డర్‌పై కఠినంగా ఉంటామని మీడియా ముందు చెబుతున్న చంద్రబాబు, ఆచరణలో మాత్రం హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని ఆయన ఆరోపించారు. కలెక్టర్ల సమావేశంలో సీఎం చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉన్నాయని ధ్వజమెత్తారు.చంద్రబాబు 2047 విజన్ అంటూ ప్రజలను మభ్యపెట్టే మాటలు చెబుతున్నారని శ్రీకాంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. "2020 అన్నారు, ఇప్పుడు 2047 అంటున్నారు. రెండు తరాలు మారితే గానీ 2047 రాదు. మాటలు మార్చడం తప్ప రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి శూన్యం. హైదరాబాద్‌ను నేనే అభివృద్ధి చేశానని చెప్పుకుంటారు, కానీ బెంగళూరు అభివృద్ధి గురించి అక్కడి నేతలు ఎప్పుడూ అలా గొప్పలు చెప్పుకోరు. మహానగరాలు కాలక్రమేణా అభివృద్ధి చెందుతాయి" అని ఆయన చురకలంటించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే రూ. 2 లక్షల కోట్లకు పైగా అప్పు చేసిందని, నాలుగు లక్షల పెన్షన్లను తొలగించిందని శ్రీకాంత్ రెడ్డి ఆరోపించారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు చంద్రబాబు కుట్ర పన్నుతున్నారని మండిపడ్డారు. "ఆరోగ్యశ్రీకి రూ. 2,500 కోట్లు బకాయిలు పెట్టారు. దీంతో ఆసుపత్రుల్లో ఓపీ సేవలు కూడా నిలిచిపోయాయి. పేదలు ఆసుపత్రుల వెలుపల పడుతున్న ఇబ్బందులు ప్రభుత్వానికి కనిపించడం లేదా?" అని ఆయన ప్రశ్నించారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జగన్ నాడు-నేడుతో పాఠశాలల రూపురేఖలు మార్చారని, గ్రామ సచివాలయ వ్యవస్థతో ప్రజలకు మెరుగైన సేవలు అందించారని గుర్తుచేశారు. "మేం 13 కొత్త జిల్లాలను పారదర్శకంగా ఏర్పాటు చేశాం. పులివెందులలో మెడికల్ కాలేజీ సీట్లను సైతం ఈ ప్రభుత్వం వెనక్కి పంపింది. అభివృద్ధి అంటే జగన్ చేసినట్లు పనుల్లో కనిపించాలి కానీ, మీలా విధ్వంసకర పాలనలో కాదు" అని విమర్శించారు. అమరావతిలో ఇంతవరకు పనులు ప్రారంభించలేదని, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై అబద్ధాలు చెప్పి ఇప్పుడు కూడా కొనసాగిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. కల్లబొల్లి మాటలు మానుకుని రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టాలని చంద్రబాబుకు హితవు పలికారు.

### శ్రీమహావిష్ణువు విగ్రహానికి..

## ఘోర అపచారం: భూమన కరుణాకర్ రెడ్డి

- అలిపిరి వద్ద నిర్లక్ష్యంగా పడేశారని భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపణ
- మద్యం బాటిళ్ల సమీపంలో విగ్రహం ఉందని ఆవేదన
- టీటీడీ చైర్మన్, పాలకమండలి రాజీనామా చేయాలని డిమాండ్



అమరావతి: తిరుమల పుణ్యక్షేత్రం పవిత్రతకు భంగం వాటిల్లేలా ఘోర అపచారం జరిగిందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. భక్తులు ఎంతో పవిత్రంగా భావించే అలిపిరి నడకమార్గం వద్ద శ్రీమహావిష్ణువు విగ్రహాన్ని టీటీడీ యాజమాన్యం నిర్లక్ష్యంగా పడేసిందని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక వీడియోను విడుదల చేశారు.అలిపిరిలోని పాత చెక్ పాయింట్ వద్ద ఉన్న కారు పార్కింగ్ ప్రాంతంలో మలమూత్రాలు, మద్యం సీసాలు పడేసే చోట విష్ణుమూర్తి విగ్రహాన్ని వదిలేయడం దారుణమని భూమన ఆవేదన చెందారు. ఆ విగ్రహాన్ని చూస్తుంటే కన్నీళ్లు ఆగడం లేదని ఆయన వాపోయారు. హైందవ ధర్మం పట్ల, హిందూ దేవతల విగ్రహాల పట్ల ప్రస్తుత టీటీడీ యాజమాన్యం ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందో చెప్పడానికి ఇదే నిదర్శనమని ఆయన మండిపడ్డారు.ఈ ఘటనకు పూర్తి నైతిక బాధ్యత వహిస్తూ టీటీడీ చైర్మన్, పాలకమండలి సభ్యులు తక్షణమే తమ పదవులకు రాజీనామా చేయాలని భూమన కరుణాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ తీవ్రమైన విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందించాలని కోరారు. హిందుత్వ సంస్థలు, మఠాధిపతులు ఈ అపచారాన్ని గమనించి మేల్కోవాలని ఆయన పిలుపునిచ్చారు. టీటీడీ నిర్లక్ష్య వైఖరిని ఎండగడుతూ, విగ్రహం ఉన్న ప్రదేశాన్ని చూపిస్తూ ఆయన వీడియో విడుదల చేశారు.

## గొల్లపూడి భూములపై పొలిటికల్ హీట్...

### రెడ్ బుక్ తీస్తానన్న బుద్దా వెంకన్న



అమరావతి: విజయవాడలో నిర్వహించ తలపెట్టిన 'విజయవాడ ఉత్సవ్' కార్యక్రమం టీడీపీ, వైసీపీల మధ్య తీవ్ర రాజకీయ దుమారానికి దారితీసింది. ఉత్సవాల పేరుతో కూటమి ప్రభుత్వం విలువైన దేవాలయ భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తోందని వైసీపీ ఆరోపిస్తుండగా, ఈ ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని టీడీపీ గట్టిగా బదులిస్తోంది.విజయవాడ గొల్లపూడిలోని గొడుగుపేట శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి చెందిన 39.99 ఎకరాల భూమిని లీజు పేరుతో శాశ్వతంగా కట్టబెట్టేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతోందని మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నాని తీవ్ర ఆరోపణలు చేశారు. పర్యాటక ప్రోత్సాహం, ఎగ్జిబిషన్ ముసుగులో ఈ భూములను కొట్టేయాలని చూస్తున్నారని, ఇందులో టీడీపీ నేతల ప్రమేయం కూడా ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వానికి అందిన ప్రతిపాదనల ప్రకారం, ఇందులో 5 ఎకరాలను గోల్ఫ్ ప్రాక్టీస్ రేంజ్‌కు, మిగిలిన 34.99 ఎకరాలను విజయవాడ ఉత్సవ్ కోసం శాశ్వత ఎగ్జిబిషన్ గ్రౌండ్‌గా కేటాయించబోతున్నారని ఆయన వివరించారు.వైసీపీ ఆరోపణలపై టీడీపీ సీనియర్ నేత బుద్ధా వెంకన్న తీవ్రంగా స్పందించారు. విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ, వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని కొట్టిపారేశారు. కేవలం ఉత్సవాలను అడ్డుకోవాలనే దురుద్దేశంతోనే దేవినేని అవినాశ్, వెల్లంపల్లి శ్రీనివాస్, పేర్ని నాని వంటి వారు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఉత్సవాలు ముగిసిన వెంటనే ఆ భూములను తిరిగి దేవదాయ శాఖకు అప్పగిస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా బుద్ధా వెంకన్న... వైసీపీ నేతలకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. రాబోయే రోజుల్లో ఒక్కొక్కరి జాతకాలు తన రెడ్ బుక్ నుంచి బయటకు వస్తాయని అన్నారు. ముందుగా మచిలీపట్నంలోని దేవదాయ భూముల దోపిడీపై పేర్ని నాని సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

### ఆరోగ్యశ్రీని చంపి యూనివర్సల్ ఇన్సూరెన్స్ పేరుతో

## ప్రభుత్వం చేసేది మోసం: షర్మిల




అమరావతి: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేస్తోందని, పేదల ఆరోగ్య సంజీవనిగా ఉన్న ఈ పథకాన్ని "అనారోగ్యశ్రీ"గా మార్చిందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ఆరోపించారు. నెట్వర్క్ ఆసుపత్రులకు ఏడాదిన్నర కాలంగా సుమారు రూ. 2500 కోట్ల బకాయిలు చెల్లించకపోవడమే ఇందుకు నిదర్శనమని ఆమె విమర్శించారు. మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు."పేదల ఆరోగ్య సంజీవని ఆరోగ్యశ్రీ. దివంగత నేత డాక్టర్ వైఎస్సార్ మానస పుత్రిక ఈ పథకం. ఆరోగ్యశ్రీ పేద కుటుంబాలకు మరో పునర్జన్మ. ఎంత పెద్ద జబ్బు చేసినా ప్రాణానికి భరోసా. ఇంతటి మహత్తరమైన పథకాన్ని కూటమి ప్రభుత్వం భ్రష్టు పట్టించింది. ఆరోగ్యశ్రీని అనారోగ్య శ్రీగా మార్చింది. ఏడాదిన్నరగా రూ.2500 వేల కోట్లు బకాయిలు ఆసుపత్రులకు పెండింగ్ పెట్టారంటే ఆరోగ్యశ్రీ అమలుపై ప్రభుత్వానికున్న చిత్తశుద్ధి ఏంటో తేటతెల్లమయ్యింది. బకాయిల భారం పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగం. ఆరోగ్యశ్రీని చంపి యూనివర్సల్ ఇన్సూరెన్స్ పేరుతో ప్రభుత్వం చేసేది మోసం. పథకాన్ని ప్రైవేట్ బీమాతో ముడిపెట్టడం అంటే ప్రజారోగ్యానికి ఎసరు పెట్టడమే. ఎన్నికల్లో చంద్రబాబు ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా అన్నారు. ఇప్పుడు 10 శాతానికి కుదించి రూ.2.5 లక్షల ప్రైవేట్ బీమాతో సరిపెడుతున్నారు. పేద ప్రజల ప్రాణాలు కాపాడే ఆరోగ్యశ్రీపై ఇన్ని కుట్రలు ఎందుకు? ఎవరిపై ఈ కక్ష? ఎందుకు నిర్వీర్యం చేస్తున్నారు? ఎవరి లాభం కోసం ఇదంతా చేస్తున్నారు? ఏడాదికి ఆరోగ్యశ్రీ కింద రూ.4వేల కోట్ల కేటాయింపుకి మనసు రాని ప్రభుత్వానికి, ఇన్సూరెన్స్ కంపెనీలకు దోచిపెట్టడానికి వేల కోట్లు ఎక్కడ నుంచి వస్తాయి? ఆరోగ్యశ్రీ కింద 1.60 కోట్ల కుటుంబాలకు ప్రభుత్వం చెల్లించే దాని కన్నా.. బీమా కంపెనీలు ఇచ్చేది తక్కువనా? రూ.2.5 లక్షల లోపు ఆరోగ్య బీమా ఏంటి... ఆపై ఖర్చును ట్రస్ట్ చెల్లించడం ఏంటి? దేశంలో ప్రైవేట్ బీమా అమలు చేసిన 18 రాష్ట్రాల్లో తిరిగి 16 రాష్ట్రాలు ప్రభుత్వ ట్రస్ట్ విధానానికి మార్చుకున్నాయి. ప్రైవేట్ బీమా భారం తప్ప లాభం కాదని ఒప్పుకున్నాయి. ట్రస్ట్ విధానంలో ఇంతకాలం నడిచే మన రాష్ట్రంలో, ఇప్పుడు ప్రైవేట్ బీమాను ప్రారంభించడంలో ఆంతర్యం ఏంటో చంద్రబాబు సమాధానం చెప్పాలి. వెంటనే ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రైవేట్ కి లింక్ పెట్టే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోండి. ట్రస్ట్ విధానంలోనే ప్రభుత్వమే ఆరోగ్యశ్రీ పథకాన్ని నడపండి. ఆసుపత్రులకు బకాయిలు పడ్డ రూ.2500 కోట్లను తక్షణం చెల్లించండి. వెంటనే సమ్మెను విరమిం పజేయండి. ఉన్నపళంగా ఆరోగ్యశ్రీ సేవలను కొనసాగించేలా చర్యలు చేపట్టండి. ప్రజారోగ్యంపై చెలగాటలు ఆడొద్దని, రాజకీయాలు ఆపాదిం చవద్దని, ఆరోగ్య శ్రీ సేవలను విస్తరింపజేయాలని కూటమి ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం" అని షర్మిల స్పష్టం చేశారు.

# వేస్ట్ పెక్కర్ల జీవన ప్రమాణాల మెరుగుదలకు కృషి...

## బాపట్లలో వేస్ట్ పిక్కర్ల నమోదు కార్యక్రమం ప్రారంభం




రాయల్ జర్నలిజం (బాపట్ల) సెప్టెంబర్ 16 :బాపట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ భాగస్వామ్యంతో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ కో ఆర్డినేటర్ వి. భగవాన్ దాస్ అధ్యక్షతన చెత్త కాగితాలు, ప్లాస్టిక్ డబ్బాలు సేకరించి జీవనం సాగించే కార్మికుల నమోదు కార్యక్రమం మంగళవారం బాపట్ల పట్టణంలోని రాజీవ్ గాంధీ కాలనీ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాపట్ల మున్సిపల్ కమిషనర్ జి రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ యాక్షన్ ఫర్ మేకనైజ్డ్ శానిటేషన్ ఎకో సిస్టం (నమస్తే) పథకం లో భాగంగా నేడు వేస్ట్ పిక్కర్ల నమోదు ప్రక్రియ చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ పథకం ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరుకునేవారు, జుట్టు సేకరించేవారికి అనధికార పారిశుధ్య కార్మికులకు, వృత్తిపరమైన గుర్తింపు కార్డులు, సామాజిక భద్రత, ఆర్థిక అభివృద్ధి, ఆరోగ్య ప్రయోజనాలు, కల్పించుటకు తోడ్పడుతుందని, వృత్తికి ఉపయోగపడే పి.పి.ఈ కిట్ లు ఈ పథకం ద్వారా నమోదు చేసుకున్న వారికి అందజేయడం జరుగుతుందని అన్నారు. అన0తరం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ స్టేట్ కోఆర్డినేటర్ టి అనిల్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా నమోదు చేసుకున్న వేస్ట్ పిక్చర్లకు వృత్తిపరమైన గుర్తింపు కార్డులు ఇవ్వడం జరుగుతుందని, గ్రూపులను ఏర్పాటు చేసి సబ్సిడీ క్రింద వాహనాలను ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఆధార్ లో లేని వేస్ట్ పిక్కర్లను గుర్తించి వారికి ఆధార్ కార్డులు తీయించడం జరుగుతుందని, జీరో బ్యాంక్ అకౌంట్ లో ఈ శ్రమ కార్డులు ఆయుష్మాన్ భారత్ కార్డులు ప్రతి ఒక్కరికి అందే విధంగా చూడడం ఈ పథకం యొక్క లక్ష్యం అని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల్లో చదివే వేస్ట్ పిక్కర్ ల పిల్లలకు ఈ పథకం ద్వారా ఆ పాఠశాలలో ఫీజులను చెల్లించడం జరుగుతుందని తెలిపారు. డిబిఆర్సి ఏరియా కోఆర్డినేటర్ శ్రీలత మాట్లాడుతూ బాపట్ల పురపాలక సంఘం పరిధిలో రాజీవ్ గాంధీ కాలనీ తదితర ప్రాంతాలలో వందలాదిగా చెత్త కాగితాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, జుట్టు సేకరించే వారు ఉన్నట్లుగా గుర్తించామని వివరాలు నమోదు చేసి వారిని సామాజిక భద్రత పథకాలలో భాగస్వామ్యం చేయడం కొరకు జరిగిన ఈ శిబిరానికి దళిత బహుజన రిసోర్స్ సెంటర్ డిబిఆర్సీ రిసోర్స్ ఆర్గనైజేషన్ గా ఎంపిక ఆరు జిల్లాలలో ఈ కృషిలో నిమగ్నమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాదాపు 60 మందికి పైగా వేస్ట్ పిక్కర్లు, హెయిర్ పిక్కర్లు హాజరయ్యారని వారిలో అన్ని ఆధారాలు కలిగి ఉన్నవారిని నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ అబ్దుల్ నజీర్, సిహెచ్ కరుణ సచివాలయ సిబ్బంది, శానిటరీ ఇన్స్పెక్టర్ సి.హెచ్ కరుణాకర్, యం.ఫణి కుమార్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




# పంటల వేసిన ప్రతి రైతుకు యూరియా ఇవ్వడం జరుగుతుంది

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్

రాయల్ జర్నలిజం (బాపట్ల) సెప్టెంబర్ 16 : జిల్లాలో పంటలు వేస్తున్న ప్రతి రైతుకు యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో యూరియా పంపిణీ చేసే రైతు సేవ కేంద్రాల వివరాలు ముందుగానే రైతులకు తెలియజేయాలన్నారు. మంగళవారం జిల్లాలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆర్ ఎస్ కె లు మరియు పి ఏ సి ఎస్ 27 కేంద్రాల ద్వారా 465.700 మెట్రిక్ టన్నుల యూరియాను 4236 మంది రైతులకు పంపిణీ చేయడం జరిగిందని ఇంకా 60 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటు లో ఉందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.



# విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న శక్తి బృందం

రాయల్ జర్నలిజం (బాపట్ల) సెప్టెంబర్ 16 : జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె. శ్రీనివాసరావు పర్యవేక్షణలో, బాపట్ల హెడ్క్వార్టర్స్ శక్తి బృందం సభ్యులు విద్యార్థినులకు శక్తి యాప్, సైబర్ నేరాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు, గుడ్ టచ్ %ఆ% బ్యాడ్ టచ్, పోక్సో చట్టం, ఈవ్ టీజింగ్ తదితర అంశాలపై విస్తృత అవగాహన కల్పిస్తున్నారు. మంగళవారం బాపట్ల హెడ్క్వార్టర్స్ శక్తి బృందం ఇంచార్జ్ ఎస్.ఐ. అనిత, పేర్లి గ్రామంలోని జడ్పిహెచ్ హై స్కూల్ విద్యార్థులకు పోక్సో చట్టం, అత్యవసర సమయాల్లో వినియోగించగల టోల్‌ఫ్రీ నంబర్లు 112, 1091, 1098, 181, 1930లు, అలాగే శక్తి యాప్ సేవలు గురించి వివరించారు. అలాగే విద్యార్థినులకు గుడ్ టచ్ %ఆ% బ్యాడ్ టచ్ మధ్య తేడాలు, స్వీయ రక్షణ పద్ధతులు, ఈవ్ టీజింగ్ నిరోధక చర్యలు, మహిళలపై జరుగుతున్న నేరాలు మరియు వాటికి సంబంధించిన చట్టాలు, అలాగే సమాజంలో ఆడపిల్లలు/మహిళలు /యువతులు ఎదుర్కొంటున్న సవాళ్లు గురించి అవగాహన కల్పించారు.






# దివ్యాంగులకు, వృద్ధులకు పింఛన్ పెంపు డిమాండ్ : కొలికి పోగు వెంకటేశ్వరావు మాదిగ



**ఎనుబల్లి**

మండలం లోని రామచంద్రరావు బంజర గ్రామపంచాయతీలో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ప్రస్తుతం లభిస్తున్న ?2000%-?%4000 పింఛన్లను పెంచి, ?4000 పింఛన్ ను కనీసం ?6000 చేయాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు.అలాగే ఇప్పటికీ పింఛన్ రాని పేదవారికి అర్హత ఉన్న వారికి తప్పనిసరిగా పింఛన్లు మంజూరు చేయాలని ప్రధానంగా సమావేశంలో కోరారు. ఈ సమావేశానికి విచ్చేసిన కొలికపోగు ప్రభు మాదిగ ప్రజలకు పిలుపునిస్తూ , అర్హులైన ప్రతి పేదవారు వెంటనే అప్లికేషన్లు వేసి పింఛన్ పొందేలా ముందుకు రావాలి. ప్రజల హక్కైన ప్రభుత్వ నిధులు, ప్రజాధనం నిజంగా అర్హులైన వారికి చేరేలా కృషి చేస్తాం అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జొన్నగడ్డల రామకృష్ణ మాదిగ, కొలికపోగు రామకృష్ణ మాదిగ, తేలూరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాలలో ఉచిత కంటి వైద్య పరీక్షలు

**ఏలూరు**

స్థానిక ఆర్.ఆర్ పేటలో ఉన్న నారాయణ ఒలంపియాడ్ పాఠశాలలో మంగళ వారము నాడు విద్యార్థులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. రవి కిరణ్ కంటి ఆసుపత్రి వైద్య నిపుణులు డాక్టర్ జి. హేమలత గారు అధ్వర్యంలో విద్యార్థులను పరీక్షించారు. దృష్టి లోపం ఉన్న విద్యార్థులను కంటి అద్దాలు వాడాలని సూచించారు. డాక్టర్ హేమలత గారు కంటి పరీక్షలు నిర్వహించి, కంటి ఆరోగ్యం గురించి, కంటి రక్షణ గురించి, కంటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి విద్యార్థులకు అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజియం పి. రామిరెడ్డి గారు, ఆర్ ఐ ఎ.శ్రీనివాసరావు గారు, పాఠశాల ప్రిన్సిపాల్ వి. హేమలత గారు పాల్గొన్నారు. పాఠశాల ఏజియం పి.రామిరెడ్డిగారు మాట్లాడుతూ ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించిన రవికిరణ్ ఆసుపత్రి వారి సేవలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని, బాల్యం నుంచే దృష్టిలోపం సరిదిద్దడం వల్ల బాలల భవిష్యత్తు బాగుంటుందని పేర్కొంటూ వారికి ధన్యవాదాలను తెలియజేశారు.



# జాతీయ రహదారిని ఆక్రమిస్తున్న దుకాణాలు : పట్టించుకోని అధికారులు

## పాదాచారులు నడిచే ఫుట్ పాత్ మాయం



**సత్తుపల్లి**

ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో జాతీయ రహదారులను ఆక్రమిస్తూ దుకాణాలు వెలవడం అనేది ఒక తీవ్రమైన సమస్య, దీనివల్ల ట్రాఫిక్ సమస్యలు పెరగడమే కాకుండా, ప్రమాదాలు కూడా జరిగే అవకాశం ఉంది. ఇలా రహదారులను ఆక్రమిస్తున్న దుకాణాలపైన, అక్రమ నిర్మాణాలు పైన అధికారులు చర్యలు తీసుకోవాలి, లేకపోతే రోడ్డు ప్రమాదాలకు దారితీస్తాయి. పాదాచారులు నడవడానికి రహదారి మీదకు వస్తే ప్రమాదాలకు గురవుతున్నారు .దుకాణాల ముందు పార్కింగ్ చేయడం లేదా రోడ్డుపైకి విస్తరించడం వల్ల వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. రహదారిని ఆక్రమించడం వలన వాహనదారులు అకస్మాత్తుగా అడ్డంకులను ఎదుర్కోవాల్సి వస్తుంది, ఇది ప్రమాదాలకు దారితీస్తుంది. అక్రమ నిర్మాణాలు: కొన్ని సందర్భాల్లో, రహదారి పక్కన ఉన్న దుకాణాల యజమానులు అక్రమంగా రేకులతో షెడ్డులు ఏర్పాటు చేసుకుని రోడ్డును ఆక్రమిస్తున్నారు. స్థానిక అధికారులు ఈ ఆక్రమణలను పట్టించుకోకపోవడమే ఈ సమస్యకు ప్రధాన కారణం.

# హాస్టల్ వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలి

## , ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కు వినతి పత్రం : సి ఐ టి యు

## జీ ఓ 527 రద్దు చేసి,60 ప్రకారం వేతనాలు చెల్లించాలని: సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొలికపోగు సర్వేశ్వరరావు

**సత్తుపల్లి**

తెలంగాణ రాష్ట్రంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో వసతి గృహాల్లో పనిచేస్తున్న హాస్టల్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కు హాస్టల్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందించడం జరిగింది.స్థానిక సత్తుపల్లి తెలంగాణ లో గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్స్ లో పనిచేస్తున్న హాస్టల్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఐదో రోజు సమ్మె పిలుపుమేరకు రాష్ట్ర కమిటీ లో పిలుపులో భాగంగా సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద గారికి హాస్టల్ వర్కర్ సమస్యలపై వినతి పత్రం అందించడం జరిగినది. ఈ కార్యక్రమం సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొలికపోగు సర్వేశ్వరరావు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో గిరిజన ఆశ్రమపాఠశాలలో,వసతిగృహాల్లో పని చేస్తున్న డైలీవేజ్ వర్కర్స్ మరియు పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ లో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్న ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలపై సిఐటియు తలపెట్టిన నిరవధిక సమ్మె సత్తుపల్లి పట్టణంలో ఐదవ రోజు కొనసాగింది.సమ్మెలో గిరిజన హాస్టల్స్ డైలీవేజ్ కార్మికుల సమావేశంలో పాల్గొన్న గిరిజన పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ లో గిరిజన సంక్షేమ శాఖ రాష్ట్ర కమీషనర్ 2017 సంవత్సరంలో జారీ చేసిన జిఓ 527 ప్రకారం కేటరింగ్ విధానం అమలు చేశారని దీంతో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులకు ఒక్కసారిగా నెలసరి వేతనం 12 వేల నుండి 9200 కు తగ్గించారని తక్షణమే అట్టి జీఓ ను రద్దు చేసి జిఓ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని,అలాగే గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఆర్థికశాఖ 2021 లో తెచ్చిన జిఓ 64 వల్ల డైలీ వేజ్ వర్కర్స్ కు నెలకు 4 నుండి 12 వేల రూపాయల వరకు తగ్గుతున్నాయని తక్షణమే అట్టి జీఓ ను రద్దు చేయాలని లేకుంటే సమ్మె ఉధృతం అవుతుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ శాఖలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులకు 10 నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని తక్షణమే విడుదల చేయాలని కనీస వేతనం 26 వేలు చొప్పున ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గుర్తింపు కార్డులు,ఈ ఎస్ఐ,పిఎఫ్ అమలు చేయాలని పని చేస్తున్న వారందరినీ రెగ్యులర్ చేయాలని,వారసత్వ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఈ సందర్భంగా సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి మాట్లాడుతూ ...మీ సమస్యలపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు కోరారు. ఈ కార్యక్రమంలో: కార్మికులు సీతారత్నం,లక్ష్మీదేవి,పార్వతి, సత్యావతి,లక్ష్మి,నాగమణి, ఎల్లమ్మ,పద్మ, జమలమ్మ,సునీత,వెంకటేశ్వరరావు లు పాల్గొన్నారు.



# వివో ఏ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కలెక్టరేట్ వద్ద ధర్నా




**ఏలూరు( సెప్టెంబర్ 16):**

జిల్లాలో అక్రమంగా తొలగించిన వివోఏ లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, విఓఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీ వెలుగు వివోఏ (యానిమేటర్స్) ఉద్యోగుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ వద్ద శర్మ ధర్నా నిర్వహించారు. అన్యాయంగా తొలగించిన వివోఏ లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, 3 నెలల వేతన బకాయిలు తక్షణమే చెల్లించాలని, వివో ఏ లకు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని పెద్దపెట్టున నినదించారు.యూనియన్ జిల్లా అధ్యక్షులు నాగలక్ష్మి అధ్యక్షతన జరిగిన ధర్నాలో సిఐటియు జిల్లా .ప్రధాన కార్యదర్శి డిఎన్ వీడి ప్రసాద్,యూనియన్ జిల్లా కార్యదర్శి షేక్ సుభాషిణి లు మాట్లాడుతూ నూతన ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎప్పటి నుండో విధులు నిర్వర్తిస్తున్న వివో ఏ లను రాజకీయ వేధింపులకు గురి చేస్తూ తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనేక చోట్ల వివోఏలను మూడు సంవత్సరాల కాల పరిమితి సర్కులర్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మేరీగత 3నెలలుగా వేతనాలు లేక వివోఏలు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే వేతన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.యాప్స్ పేరుతో వివో ఏ ల కు సంబంధం లేని అనేక పనులు చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వివోఎ లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం.ఇసాక్, జి గోపి, కుమార్ లు మద్దతు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు ఎం. ఆమని, మరియమ్మ, బి.ఆదిలక్ష్మి, డి.కుమారి, ఇందిర టి.విమల,ఏ రాజ్యలక్ష్మి,రాధా రాణి, నాగ దుర్గాదేవి, సిహెచ్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# బధిరుల సంఘం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

**భీమవరం** బధిరుల సంఘం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక ఏలూరులో ఆదివారం జరిగిందని జిల్లా వైస్ ప్రెసిడెంట్ గని శెట్టి శివ సత్య శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కు ఒకటే సంఘం ఉండేదని అయితే ప్రస్తుతం ఏ జిల్లా కా జిల్లా కార్యవర్గం ఎన్నిక జరిగిందన్నారు పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడిగా ఆర్ . ఉమా మహేష్, ఉపాధ్యక్షుడిగా గని శెట్టి శివ సత్య శ్రీనివాస్, వి. భాను అరవింద్, మహిళా ఉపాధ్యక్షులుగా ఎన్. జన్ని , జనరల్ సెక్రెటరీగా టి .రాము, జాయింట్ సెక్రటరీగా, కే వరప్రసాద్, ట్రెజరర్ గా, వై దుర్గ వెంకట్ అఖిల్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా మరో ఆరుగురు సభ్యులను ఎన్నుకోవడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి తమ కార్యవర్గం కృషి చేస్తుందని అలాగే ప్రభుత్వం నుండి రావాల్సిన సంక్షేపతకాలు కై పోరాడతామని అన్నారు.

# ఏబీఎన్ పిఅర్ఆర్ కళాశాలలో రక్తదాన శిబిరం



**కొవ్వూరు సెప్టెంబర్ 16):**
రక్తదానం మరో ముగ్గురి ప్రాణాలు కాపాడవచ్చుని, కొవ్వూరు ఏబీఎన్ పిఅర్ఆర్ కళాశాల ప్రిన్సిపల్ ఎం రామ్మోహన రావు అన్నారు. మంగళవారం రాజమహేంద్రవరం, కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రుల రక్తనిధి, కళాశాల జాతీయ సేవపదకం, ఉన్నత భారత్ అభియాన్ శాఖల ఆధ్వర్యంలో కొవ్వూరు ఏబీఎన్ కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 54 మంది కళాశాల విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తనిధి మెడికల్ ఆఫీసర్ డా. పై సుజాత మాట్లాడుతూ దాతల నుంచి సేకరించిన రక్తం నుండి ఎర్ర రక్తకణాలు, ప్లాస్మా, ప్లేట్లెట్, వేరుచేసి అవసరమైన వారికి ఉచితంగా అందజేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత భారత్ కో ఆర్డినేటర్, వైస్ ప్రిన్సిపాల్ డా. రమేష్, కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రొగ్రమ్ ఆఫీసర్ వై రవీంద్ర, బి.సత్యనారాణయణ, ఎన్.శివన్నారాయణ, పి ఎస్ ప్రవీణ్, ప్రభుత్వ రత్నానిది ప్రతినిధులు కె.ఏ నీలిమ, జి అరుణ్ కుమార్, ఎం రాజేష్ సి హెచ్ మంగాదేవి, వై నవీన్ కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# 21న భీమవరంలో మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్, మిస్టర్ ఆంధ్ర ఫిజిక్ మోడలింగ్ పోటీలు



**భీమవరం**
భీమవరంలో ఈనెల 21న న్యూ ఆంధ్ర బాడీ బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్, మిస్టర్ ఆంధ్ర ఫిజిక్ మోడలింగ్ పోటీలలో గెలుపొందిన విజేతలకు అందించే ట్రోఫీను ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు ఆవిష్కరించారు. ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బాడీ బిల్డింగ్ పోటీలోని విజేతలకు ట్రోఫీ లతోపాటు మూడు మోటార్ బైక్స్ లు, టీవీలు అందించడం గొప్ప విశేషమన్నారు. అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ కాసిం, విజ్ఞాన వేదిక సేవా సంస్థ అధ్యక్షులు అల్లు శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 21న భీమవరంలో జరిగే ఈ పోటీలకు రాష్ట్రం నలుమూలల నుండి బాడీ బిల్డర్లు హాజరుకానున్నారు, ఈ పోటీలను ఎమ్మెల్యే రామాంజనేయులు ప్రారంభిస్తారని తెలిపారు. కార్యక్రమంలో దాసి ప్రసాద్, వబిలిశెట్టి రామకృష్ణ, కారుమూరి సత్యనారాయణ మూర్తి, బ్యాంక్ బాబీ, ఆకుల కృష్ణ, మున్న, హర్ష, జగదీష్, రిచి, ఆర్కే తదితరులు పాల్గొన్నారు.

# మన భారతీయ సంప్రదాయాలలో పండుగలు ఒక భాగం

**/ భీమవరం**
మన భారతీయ సంప్రదాయాలలో పండుగలు ఒక భాగమని, సంక్రాంతి దసరా, దీపావళి వంటివి ప్రజలు ఆనందంగా జరుపుకునే పండుగలని శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థాన ఈవో బుద్ధ మహాలక్ష్మి నగేష్ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో మంగళవారం మావుళ్ళమ్మ అమ్మవారి ఆలయంలో దసరా విజయీభావ బ్రోచర్ ను ఆవిష్కరించారు. భావితరాలకు మన పండుగల విశిష్టతను తెలియజేసే విధంగా దసరా విజయీభావ కార్యక్రమాన్ని 32 ఏళ్లుగా నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమ కన్వీనర్ చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఈనెల 22వ తేదీ నుంచి అక్టోబర్ 2 వ తేదీ వరకు దసరా విజయీభావ యాత్ర నిర్వహిస్తామని, 22న మావుళ్ళమ్మ ఆలయం వద్ద శోభాయాత్ర ప్రారంభమవుతుందని, అన్ని దేవాలయాల్లో ఈ కార్యక్రమాన్ని చేపడతామని అన్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు మద్దిరాల మల్లిఖార్జున శర్మ, కలిగొట్ల గోపాల శర్మ, కొంద్రు శ్రీనివాస్, ఎస్ సత్యనారాయణ రాజు, భట్టిప్రోలు శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# రైతుల శ్రేయస్సు కోసం బాధ్యతగా పనిచేయండి..

- అంగరంగ వైభవంగా మార్కెట్ యార్డ్ బోర్డు ప్రమాణ స్వీకార కార్యక్రమాలు....
- ప్రమాణ స్వీకారానికి హాజరైన పలువురు మంత్రులు...
- మార్కెట్ యార్డ్ కమిటీతో ప్రమాణస్వీకారం చేయించిన స్థానిక ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు



**భీమవరం**
పశ్చిమగోదావరి జిల్లాభీమవరం అగ్రికలర్ మార్కెట్ యార్డ్ నూతన కమిటీ పదవి స్వీకారోత్సవం నేడు, మంగళవారం అంగరంగ వైభవంగా ఉదయం నుండి భారీ వర్షం కురుస్తున్నప్పటికీ ఉదయం 11 గంటలకు కాస్త నెమ్మదించడంతో స్థానిక మార్కెట్ యార్డ్ లో ఘనంగా నిర్వహించారు. భీమవరం మార్కెట్లో మార్కెట్ యార్డ్ ప్రమాణ స్వీకారం ఫ్లెక్సీ బోర్డులు అత్యధికంగా దర్శనమిచ్చాయి. జనసేన కటౌటర్ లేకపోవడంతో జనసేన తమ్ముళ్లు కొద్దిగా విచారం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఎంతో ప్రతిష్టాత్మకంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారంస్థానిక స్థానిక ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు ఏఎంసి నూతన చైర్ పర్సన్ గా కలిదిండి సుజాత వైస్ చైర్మన్ చైర్మన్ బండి రమేష్ మరియు డైరెక్టర్లు చే ప్రమాణ స్వీకారం నియమ నిబంధనలు తో చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సభను ఉద్దేశించి మాట్లాడుతూ ఉదయం నుండి టెంక్షన్ పడ్డామని అయితే.. ఎదో దైవ సంకల్పంగా భారీ వర్షం సైతం తగ్గడం తో ఈ కార్యక్రమం వాయిదా పడకుండా జరుపుకొంటున్నామని " నూతన పాలకవర్గం కష్టపడి పంట పండించే రైతుల ప్రయోజనాలు కాపాడాలని, రాష్టంలో కూటమి ప్రభుత్వ పథకాలు రైతులకు అందేలా బాధ్యతగా మెలగాలని పిలుపు నిచ్చారు. ప్రతి ఒక్కరు అందుకున్న పదవులను బాధ్యతగా స్వీకరించాలి అని రైతుల శ్రేయసే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆయన కోరారు.ముఖ్య అతిథులుగా విచ్చేసిన కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రైతులను ఎంతో ఇబ్బంది పెట్టిందని రైతులు ఎంతో ఆవేదనకు గురి అయ్యారని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు అంత మేలే జరుగుతుందని రైతు శ్రేయసే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని రైతులను అన్నివేళలా ఆదుకుంటామని అన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులు చైర్మన్ వైస్ చైర్మన్ పదవులను బాధ్యతలుగా స్వీకరించి ప్రతి విషయంలో రైతులకు మేలు జరిగేలా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.అనంతరం ప్రమాణ స్వీకారం నియమ నిబంధనలు తో ప్రమాణ స్వీకారం జరిగింది. మార్కెట్ యార్డ్ చైర్మన్ వైస్ చైర్మన్ లకు సభ్యులకు గౌరవ సత్కారాల అందించారు. కుటుంబ సభ్యులు అభిమానులు శ్రేయోభిలాషులు అందరూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పోలీట్ బ్యూరో సభ్యురాలు, తోట సీతారామలక్ష్మి, టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్లసారథి, మాజీ మునిసిపల్ చైర్మెన్ మెఅగాని నారాయణమ్మ, ఉమ్మడి జిల్లాల జనసేన పార్టీ అధ్యక్షుడు కో "కోటికలపూడి గోవిందరావు జిల్లా



బిజెపి అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, చెనమల్ల చంద్రశేఖర్ టిడిపి నాయకులు గంటా త్రిమూర్తులు, ముద్దుల రాము తదితర కూటమి నాయకులు, -రైతులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు: ఎమ్మెల్యే ముప్పిడి

చాగల్లు (సెప్టెంబర్ 16):గ్రామ సర్పంచులు అధికారులతో ప్రజా సమస్యలు పరిష్కరించాలి చాగల్లు ప్రజల సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవుఅని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారుచాగల్లు ఎంపీడీవో కార్యాలయం నందు సర్వ సభ సమావేశం ఎంపీపీ మట్ట వీరస్వామి ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు హాజరయ్యారు కార్యక్రమం అనంతరం గ్రామంలో అభివృద్ధి పనులు విధానాలను, వీధిలైట్లు, నీటి, విద్యుత్ విద్య వ్యవస్థ , రోడ్లు సమస్యలు, పై ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అధికారులను వివరాలుఅడిగి తెలుసుకున్నారు , అనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలకు ఎటువంటి ఆటంకాలు లేకుండా గ్రామ సెక్రటరీలు గ్రామంలో కొన్ని డ్రైనేజీ కాలువలు వంటి పనులను ప్రత్యేక శ్రద్ధతో చేయాలని ఆయన అన్నారు ప్రజా సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అని అన్నారుఅలాగే పలు శాఖలలో అధికారులు గ్రామ అభివృద్ధి పని విధానాలపై నత్త నడక వహిస్తున్నారని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మండిపడ్డారు, అనంతరం పలు ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై గ్రామ అభివృద్ధి పట్ల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు,ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ చౌదరి, మాజీ ఏఎంసీ చైర్మన్ ఆళ్ళ హరిబాబు, ఎంపీపీ మట్ట వీరస్వామి, కూటమి నాయకులు ఎమ్మార్వో మేరీ కం, ఎంపీడీవో శ్రీదేవి, గ్రామ సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు,




పలు శాఖల అధికారులు ,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రత్యేక అవసరాల గల వారిని ఆదుకుంటాం:ఎమ్మెల్యే ముప్పిడి



**కొవ్వూరు (సెప్టెంబర్ 16):**
ప్రత్యేక అవసరాలు కలిగిన వారిని అన్ని విధాలుగా కూటమి ప్రభుత్వము ఆదుకుంటుందని శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కొవ్వూరు నియోజకవర్గం పరిధిలో ఉపకార నిర్ధారణ క్యాంపు దివాంగులకు 1-18 సంవత్సరాల వయసు పిల్లలకు కొవ్వూరు గవర్నమెంట్ హై స్కూల్ నందు సమగ్ర శిక్షణా ఆధ్వర్యంలో అలింకో సంస్థ ద్వారా అర్హులైన పిల్లలకు ఉపకార నిర్ధారణ క్యాంపు మంగళవారం జరిగింది. ఈ క్యాంపుకు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు. మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ మాజీ మున్సిపల్ చైర్పర్సన్ సూరపనేని చిన్ని హాజరయ్యారు. శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వికలాంగులకు 3000 పెన్షన్ 6000కు పెంచారని పూర్తి వికలాంగులకు 15000 పెంచామని వికలాంగులకు ప్రత్యేక విద్య వైద్య అందిస్తున్నామని ఉద్యోగ అవకాశాల్లో ప్రత్యేక రాయితీ కల్పిస్తున్నారని కూటమి ప్రభుత్వం వికలాంగులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆయన అన్నారు.సమగ్ర శిక్ష ఎడిషన్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎస్ సుభాషిని మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకుఈ శిబిరం ద్వారా అలీంకో సిబ్బంది ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు వారి అవసరానికి అనుగుణంగా ట్రై సైకిల్స్ వీల్ చైర్స్ హ్యాండ్ స్టిక్స్ కాలిపర్స్ వినికిడి యంత్రములు, బ్రెయిలీ కిట్స్ ఎం ఆర్ కిట్స్ మొదలగునవి మంజూరు నకు సిఫార్సు చేస్తారని ఇప్పటి వరకు జరిగిన ఆరు క్యాంపులకి హాజరు కాకుండా మిగిలినవారు 17వ తేదీ తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గంలో మెడికల్ అసెస్మెంట్ క్యాంప్ కోరుకొండ ప్రభుత్వ పాఠశాలలో జరుగుతుందని ఆ క్యాంపు కి హాజరు కావచ్చని ఆమె తెలియజేశారు. ఈ క్యాంపుకు ప్రత్యేక అవసరాలు కలిగిన 125 మంది పిల్లలు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి కాపవరం సొసైటీ అధ్యక్షులు సుంకర సత్తిబాబు లైన్స్ క్లబ్ అధ్యక్షుడు పెనుమాక జయరాజు ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ వేమగిరి వెంకట్రావు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జె సునీత పాల్గొన్నారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వరల్డ్ ఓజోన్ డే



**ఏలూరు**
స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం మధ్యాహ్నం కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో వరల్డ్ ఓజోన్ డే సందర్భంగా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి కళాశాల రసాయన శాస్త్ర విభాగ అధ్యాపకులు కే రమేష్ అధ్యక్షత వహించి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ప్రపంచ ప్రాణికోటి మనుగడకు అత్యావస్యకమైన ఓజోన్ పొర యొక్క ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమ ముఖ్యఅతిథి సర్ సి ఆర్ ఆర్ పిజి కళాశాల రసాయన శాస్త్ర ప్రొఫెసర్ డాక్టర్ జి సత్యనారాయణ మాట్లాడుతూ మానవ తప్పిదాల వల్ల ఓజోన్ పొరకు జరుగుతున్న నష్టాలు, దానివల్ల కలిగే ప్రమాదాల గురించి, ఓజోన్ పొర రక్షణకు తీసుకోవాల్సిన చర్యల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం అధ్యాపకులు డాక్టర్ పి విజయ కుమార్ మరియు డాక్టర్ పిఆర్ కావ్య శ్రీ ప్రసంగించారు.కార్యక్రమంలో వివిధ విభాగాల అధ్యాపకులు వి వెంకట్రావు,డాక్టర్ ఎం రాంబాబు,ఎస్ పరమేశ,ఎం కృష్ణ చైతన్య,ఎస్ సుస్యలత,డి సుజాత మరియు విద్యార్థులు



పాల్గొన్నారుకార్యక్రమ అనంతరం ప్రజల్లో ఓజోన్ పొర ప్రాముఖ్యతపై అవగాహన కలిగించడానికి విద్యార్థులచే ర్యాలీ నిర్వహించడం జరిగింది.

# ఒక్క కాలనీకి ఐదు పేర్లతో బోర్డులు..



హైదరాబాద్: సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లోని ఒక చిన్న కాలనీ కులాల కుమ్ములాటలతో వార్తల్లో నిలిచింది. మొదట వినాయక నగర్‌గా ఐక్యంగా ఉన్న కాలనీ, ఆ తర్వాత కులాల ఆధిపత్యంతో విడిపోయింది. కేవలం 25 ఇళ్లు ఉన్న ఆ కాలనీ ఇప్పుడు రెడ్డి, ఆర్యవైశ్య, యాదవ, ముదిరాజ్, విశ్వకర్మ ఎన్‌క్లేవ్‌లుగా పలు పేర్లతో దర్శనమిస్తోంది. ఈ కుల పిచ్చి ఎక్కడికి పోతుందో అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ సమీపంలో ఉన్న ముట్రాజ్‌పల్లి రోడ్డు పక్కన ఉన్న కాలనీ వింత ఘటనతో వార్తల్లో నిలిచింది. కేవలం 25 ఇళ్లు ఉన్న ఒక చిన్న కాలనీ ఆరు పేర్లతో దర్శనమిస్తోంది. కాలనీ ఏర్పడిన కొత్తలో అందరూ కలిసికట్టుగా 'వినాయక నగర్' అని పేరు పెట్టుకున్నారు. మొదట అందరిలో ఐకమత్యం వెల్లివిరిసింది. కానీ.. కాలం గడిచేకొద్దీ లోపల దాగి ఉన్న కుల పిచ్చి మెల్లమెల్లగా బయటపడింది. ఆ కాలనీలో 70 శాతం మంది ఒకే సామాజిక వర్గానికి చెందినవారు కావడంతో ఆ అహంకారంతో వారు కాలనీ ప్రవేశ ద్వారం వద్ద తమ కులం పేరుతో ఒక బోర్డు పెట్టారు.దీంతో మిగిలిన 30 శాతం కుటుంబాలకు చెందినవారు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. 'ఏంటండీ ఇది.. మేము కూడా ఇక్కడే ఉంటున్నాం కదా? మాకు కూడా ఇళ్లు ఉన్నాయి. మీరు మీ కులం పేరుతో మాత్రమే బోర్డు పెడితే ఎలా..? మాకు కులం పేరు ఉంది కదా..?' అంటూ నిలదీశారు. అయితే.. మెజారిటీ కుటుంబాలు తమ పంతం వదలలేదు. దీంతో చర్చలు విఫలమయ్యాయి. ఐక్యమత్యం మాయమైంది.ఇక ఆ తర్వాత ఎవరికి వారుగా కులాల పేర్లతో బోర్డులు పెట్టడం మొదలుపెట్టారు. ఒక పక్క 'వినాయక నగర్' అని పాత బోర్డు ఉండగానే.. దాని పక్కనే కొత్త బోర్డులు వెలిశాయి. రెడ్డి ఎన్‌క్లేవ్, ఆర్యవైశ్య ఎన్‌క్లేవ్, యాదవ్స్ ఎన్‌క్లేవ్, ముదిరాజ్ ఎన్‌క్లేవ్, విశ్వకర్మ ఎన్‌క్లేవ్ ఇలా ఐదు కులాల పేర్లతో ఐదు కొత్త బోర్డులు పెట్టారు. కేవలం 25 ఇళ్లు ఉన్న కాలనీకి ఇప్పుడు ఐదు పేర్లు. ఈ ఘటన గజ్వేల్‌లో ఒక వింత అయిపోయింది. 'ఈ కాలనీకి వెళ్లాలంటే ఏ అడ్రస్ చెప్పాలి?' అని చర్చించుకుంటున్నారు. మీ కులాన్ని బట్టి ఏదో ఒక వైపునకు వెళ్లండి అని సమాధానం వస్తున్నట్లు స్థానికులు వ్యంగ్యంగా చెబుతున్నారు.ఈ సంఘటనను చూసిన కొందరు 'ఈ కుల పిచ్చి పీక్స్‌లో ఉంది. ఎక్కడ చూసినా, ఏ పనిలో చూసినా కులాల ప్రస్తావన వస్తోంది. ఇళ్ల పేర్లను కూడా వదలడం లేదు' అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ చిన్న కాలనీలో జరిగిన ఈ సంఘటన కులాల మధ్య ఉన్న విభేదాలను, కులగజ్జి ఎంత లోతుగా పాతుకుపోయిందో మరోసారి నిరూపించింది.

# జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి ఫిక్స్..

## ఆయనకే అవకాశం, త్వరలో అధికారిక ప్రకటన..!?



హైదరాబాద్: హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ నుండి మాగంటి సునీత పోటీ చేస్తుండగా, కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ కుమార్ యాదవ్ పేరును దాదాపు ఖరారు చేసినట్లు తెలుస్తోంది. మైనారిటీ, యాదవ ఓటర్ల ప్రాబల్యం, మజ్లిస్ పార్టీ మద్దతు వంటి అంశాలను పరిగణలోకి తీసుకుని కాంగ్రెస్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడనుంది.హైదరాబాద్ జూబ్లీహిల్స్ బైపోల్ తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాఫిక్‌గా మారింది. సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ అకాల మరణంతో ఉప ఎన్నిక అనివార్యం కాగా.. నేడో రేపో ఎన్నికల నోటిఫికేషన్ రానుంది. బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి గోపినాథ్ భార్య సునీత పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే ఆమె ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఇక కాంగ్రెస్ అభ్యర్థి ఎవరనేది సస్పెన్స్‌గా మారింది. కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం అధికారంలో ఉండటంతో టికెట్ కోసం తీవ్ర పోటీ నెలకొంది.అంజన్ కుమార్ యాదవ్, దానం నాగేందర్, బొంతు రామ్మోహన్, సీఎన్ రెడ్డి, అజారుద్దీన్, ఫిరోజ్ ఖాన్, నవీన్ యాదవ్ తదితర నేతలు టికెట్ కోసం పోటీ పడుతున్నారు. ప్రధానంగా అజారుద్దీన్ పేరు వినిపించినా.. ఆయనకు ఎమ్మెల్సీగా ఛాన్స్ ఇవ్వటంతో రేస్ నుంచి తప్పుకున్నారు. తాజాగా.. కాంగ్రెస్ అభ్యర్థి పేరు దాదాపు ఫిక్స్ అయినట్లు తెలిసింది. నవీన్ కుమార్ యాదవ్‌ను బరిలోకి దించాలని హస్తం పార్టీ దాదాపుగా నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీలోని సీనియర్ నాయకులకు సంకేతాలు ఇచ్చినట్లు సమాచారం. ఈ నిర్ణయం వెనుక కొన్ని వ్యూహాత్మక కారణాలు ఉన్నాయి. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీ ఓటర్ల తర్వాత యాదవ ఓటర్లు ఎక్కువ సంఖ్యలో ఉండటమే దీనికి ప్రధాన కారణం. బీసీ నినాదం కూడా కలిసివస్తుందని కాంగ్రెస్ భావిస్తోంది.2014 అసెంబ్లీ ఎన్నికల్లో మజ్లిస్ పార్టీ తరపున జూబ్లీహిల్స్ నుంచి పోటీ చేసిన నవీన్ యాదవ్.. ఆ ఎన్నికల్లో రెండో స్థానంలో నిలిచారు. ఆ తర్వాత ఆయన కాంగ్రెస్‌లో చేరినప్పటికీ.. 2023 ఎన్నికల్లో టికెట్ పొందలేకపోయారు. కానీ, ఇప్పుడు ఉప ఎన్నికలో ఆయనకు టికెట్ ఇచ్చేందుకు మార్గం సుగమమైందని ప్రచారం జరుగుతోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మజ్లిస్ పార్టీ బీఆర్ఎస్‌తో ఉన్న స్నేహ సంబంధాలను తెంచుకుని కాంగ్రెస్‌కు దగ్గరైంది. ఈ విషయాన్ని అసదుద్దీన్ ఒవైసీ పలుమార్లు ప్రకటించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో 70 వేల మంది మైనార్టీ ఓటర్లు ఉన్నారు. వీరంతా ఏ పార్టీకి ఓటు వేస్తే ఆ పార్టీ అభ్యర్థి గెలిచే అవకాశం ఉంది.ఈ నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీ మజ్లిస్ సహకారాన్ని కోరుతోంది. ఇటీవల హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్‌తో సీఎం రేవంత్ రెడ్డి జరిపిన చర్చల్లో ఉప ఎన్నిక ప్రస్తావన వచ్చినట్లు తెలిసింది. ఆ చర్చల్లోనే నవీన్ యాదవ్ పేరు ఎంపిక గురించి కూడా మాట్లాడినట్లు సమాచారం. మైనార్టీ నాయకుడికి కాకుండా ఇతరులకు టికెట్ ఇస్తే తమకు అభ్యంతరం లేదని, తమ పార్టీ తరపున అభ్యర్థిని బరిలోకి దించబోమని అసదుద్దీన్ స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. అందుకే అక్కడ టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నించిన అజారుద్దీన్‌కు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇక పార్టీ నిర్వహించిన అంతర్గత సర్వేల్లో నవీన్ పట్ల ఎక్కువ మంది ప్రజలు సానుకూలంగా స్పందించినట్లు తేలింది. అందుకే ఆయనకు టికెట్ ఇచ్చేందుకు సీఎం సుముఖంగా ఉన్నట్లు తెలిసింది. నవీన్ యాదవ్ అభ్యర్థిత్వంపై త్వరలోనే అధికారిక ప్రకటన వస్తుందని పార్టీ నేతలు చెబుతున్నారు.

# ఏపీలో విద్యార్థులకు సూపర్ న్యూస్.. రూ.7.5 లక్షలు ఇస్తారు..

## వడ్డీపై 7శాతం రాయితీ.. 14 ఏళ్ల తర్వాత కట్టొచ్చు




అమరావతి :ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభవార్త తెలిపారు. రాష్ట్రంలో ఉన్నత విద్య చదవాలనుకునే విద్యార్థులకు వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందిస్తుందని ఆయన ప్రకటించారు. కేంద్రం పావలా వడ్డీకి ఇచ్చే రుణాల పథకంతో దీనిని అనుసంధానం చేస్తామని, విద్యార్థులపై భారం తగ్గించేందుకు 4 శాతం వడ్డీ రాయితీ పథకాన్ని త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. అంతేకాకుండా, అంగన్‌వాడీ కేంద్రాల పనితీరును మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటున్నామని సూర్యకుమారి పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్నత విద్య చదవాలనుకునే విద్యార్థులకు ఒక శుభవార్త చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు ఇస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.. కలెక్టర్ల సదస్సులో కీలక ప్రకటన చేశారు. కేంద్రం పావలా వడ్డీకి ఇచ్చే రుణాల పథకంతో దీనిని కలుపుతామని తెలిపారు. ఈ పథకం అందరికీ ఉపయోగపడుతుందని.. రుణం తీసుకోవడానికి ఎలాంటి సెక్యూరిటీ అవసరం లేదని.. 14 ఏళ్ల తర్వాత తిరిగి చెల్లించవచ్చన్నారు. విద్యార్థులపై భారం లేకుండా పావలా వడ్డీ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఈ పథకం నైపుణ్య శిక్షణకు కూడా వర్తిస్తుందని.. దీనివల్ల చాలా మంది విద్యార్థులకు మేలు జరుగుతుందన్నారు.విద్యారుణాలకు సంబంధించి విద్యార్థులపై ఆర్థిక భారం తగ్గించేందుకు 4 శాతం వడ్డీ రాయితీ పథకాన్ని త్వరలో ప్రారంభించనుంది అన్నారు చంద్రబాబు. కేంద్ర ప్రభుత్వ పథకం 'పీఎం విద్యాలక్ష్మి'కి ఈ రాయితీని అనుసంధానం చేయాలని అధికారులను ఆదేశించారు. 'పీఎం విద్యాలక్ష్మి' పథకానికి అనుసంధానం చేసే విషయంపై కసరత్తు చేయాలన్నారు. కేంద్రం 'పీఎం విద్యాలక్ష్మి' పేరుతో విద్యా రుణ పథకాన్ని అమలు చేస్తోంది. దీని ద్వారా విద్యార్థులకు రూ.7.5 లక్షల వరకు రుణం ఇస్తారు. ఎలాంటి గ్యారెంటీ లేకుండానే ఈ రుణం లభిస్తుంది. దీనిపై 3 శాతం వరకు వడ్డీ రాయితీ కూడా ఉంది.. దేశంలోని మంచి విద్యాసంస్థల్లో సీట్లు సాధించిన విద్యార్థులకు ఈ పథకం వర్తిస్తుంది.ఇప్పుడు ఈ పథకాన్ని మన రాష్ట్ర విద్యార్థులకు కూడా అనుసంధానం చేయనున్నారు. కేంద్రం 3 శాతం, రాష్ట్రం 4 శాతం వడ్డీ రాయితీ ఇస్తే, విద్యార్థులపై వడ్డీ భారం చాలా వరకు తగ్గుతుంది. దీనివల్ల విద్యార్థులు ఉన్నత విద్య కోర్సుల్లో స్వేచ్ఛగా చేరే అవకాశం ఉంటుంది. ఉద్యోగం వచ్చిన తర్వాత 14 ఏళ్లలోపు ఆ రుణం తిరిగి చెల్లించవచ్చు. అకడమిక్ రికార్డులకు సంబంధించిన అపార్ ఐడీల నమోదులో అధికారులు విఫలమయ్యారని చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. 45 రోజుల్లో వంద శాతం నమోదు పూర్తి చేయాలని ఆదేశించారు. పరీక్షలను సాఫ్ట్ కాపీలుగా మార్చి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. సిలబస్‌ను భవిష్యత్తు అవసరాలకు తగ్గట్టుగా మార్చాలని అన్నారు. జాతీయ విద్యాసంస్థల్లో మన విద్యార్థులు ఎక్కువ సీట్లు సాధించేలా చూడాలని చెప్పారు. సిలబస్‌ను ఎప్పటికప్పుడు మారుతున్న అవసరాలకు తగ్గట్టుగా అప్‌డేట్ చేయాలని సీఎం అన్నారు. మన విద్యార్థులు జాతీయ స్థాయిలో మంచి కాలేజీల్లో సీట్లు సంపాదించేలా పాఠశాల విద్య ఉండాలని ఆయన ఆకాంక్షించారు ముఖ్యమంత్రి చంద్రబాబు.రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల పనితీరును మెరుగుపరచడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కలెక్టర్లు పాఠశాలలకు అంగన్‌వాడీలను అనుసంధానం చేయాలని మహిళా, శిశు సంక్షేమశాఖ కార్యదర్శి సూర్యకుమారి ఆదేశించారు. ఆరేళ్ల పైబడిన పిల్లలను బడుల్లో చేర్పించాలని సూచించారు. అంగన్‌వాడీల్లో తండ్రులను భాగస్వాములను చేస్తున్నామని తెలిపారు. అటల్ వయో అభ్యుదయ యోజన కింద కొత్తగా 13 వృద్ధాశ్రమాలు ఏర్పాటు చేస్తున్నామని, ఈ నెల 17 నుంచి రాష్ట్రీయ పోషణ్ మా కార్యక్రమం మొదలవుతుందని ఆమె పేర్కొన్నారు. అంగన్‌వాడీల్లో పిల్లల హాజరుపై కలెక్టర్లు దృష్టి పెట్టాలని కోరారు. అటల్ వయో అభ్యుదయ యోజన పథకం కింద రాష్ట్రంలో కొత్తగా 13 వృద్ధాశ్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె చెప్పారు. ఈ నెల 17 నుంచి రాష్ట్రీయ పోషణ్ మా కార్యక్రమం ప్రారంభమవుతుందని, దీనిని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

# ఏపీలో కాలేజీ విద్యార్థులు వెంటనే ఇలా చేయాలి.. లేకపోతే ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు రావు




అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లోని విద్యార్థులకు ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ గురించి ముఖ్యమైన సూచనలు చేసింది. అర్హులైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, కాపు, ఈబీసీ విద్యార్థులు జ్ఞానభూమి వెబ్‌సైట్‌లో ఈ నెలాఖరు వరకు వివరాలు నమోదు చేసుకోవాలని అధికారులు తెలిపారు. గత సంవత్సరం ప్రవేశాలు పొందిన విద్యార్థులు కూడా అప్లై చేసుకోవచ్చు. ప్రభుత్వం త్వరలో బకాయిలు విడుదల చేయనుంది. కొత్తగా చేరిన విద్యార్థుల పత్రాలను సచివాలయ సిబ్బంది పరిశీలిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో విద్యార్థుల్ని ప్రభుత్వం అలర్ట్ చేసింది.. ఫీజు రీయింబర్స్‌మెంటకు సంబంధించి ప్రభుత్వం పలు సూచనలు చేసింది. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, కాపు, ఈబీసీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి కీలక అప్డేట్ వచ్చింది. విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి కాలేజీలు జ్ఞానభూమి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేయాలి. ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, పీజీ చదివే విద్యార్థులు అర్హులు.. ప్రత్యేక కోర్సులు చదివేవారు కూడా అర్హులే. ఈ నెలాఖరు వరకు నమోదు చేసుకోవచ్చు.. గతేడాది ప్రవేశాలు పొందినవారు కూడా అప్లై చేసుకోవచ్చు. విద్యార్హత, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా సమర్పించాలి.రాష్ట్రవ్యాప్తంగా అన్ని కాలేజీల యాజమాన్యాలు విద్యార్థుల వివరాలను సరిగ్గా నమోదు చేయాలని సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు సూచించారు. నిధులు నేరుగా విద్యార్థుల ఖాతాల్లోనే జమ చేస్తామన్నారు.. ప్రభుత్వం బకాయిలను త్వరలో విడుదల చేసే అవకాశం ఉంది. కొత్తగా చేరిన విద్యార్థుల పత్రాలను సచివాలయ సిబ్బంది పరిశీలిస్తారు. ఆదాయం, భూమి, విద్యుత్ వినియోగం, ఇల్లు, వాహనాలు, ప్రభుత్వ ఉద్యోగులు, పన్ను చెల్లింపు వంటి వివరాలను చూస్తారు. అర్హత లేని దరఖాస్తులను తిరస్కరిస్తారు. అన్నీ సరిగ్గా ఉంటే బయోమెట్రిక్ తీసుకుంటారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ/వార్డు సచివాలయాల్లో ఈ వెరిఫికేషన్ పూర్తి చేసిన విద్యార్థులకే ఫీజు రీయింబర్స్‌మెంట్ అందుతుంది.. లేని పక్షంలో విద్యార్థులే ఫీజులు కాలేజీలకు చెల్లించాల్సి ఉంటుంది. ఫీజు రీయింబర్స్‌మెంట్2024-25 నుంచి ఫీజులు నేరుగా కాలేజీలకే విడుదల చేస్తున్నారు. అయితే అంతకుముందు మూడు నెలల ఫీజులను విద్యార్థుల తల్లుల ఖాతాల్లో వేయాల్సి ఉంది. చాలామంది విద్యార్థులు అప్పటికే డబ్బులు కట్టేశారు.. కొందరు ఇంకా కట్టాల్సి ఉంది. దీంతో ఆ ఫీజులను ఇప్పుడు తల్లుల ఖాతాల్లో వేయాలా? లేక కాలేజీలకు ఇవ్వాలా? అనే సందేహం నెలకొంది. కాలేజీలకు ఇస్తే, అప్పటికే కట్టిన విద్యార్థులకు డబ్బులు తిరిగి ఇస్తారా అనేది ప్రశ్నార్థకంగా మారింది. తల్లుల ఖాతాల్లో వేస్తే, కోర్సు పూర్తయిన విద్యార్థులు కాలేజీలకు చెల్లిస్తారా అనేది మరో సందేహం. దీనిపై ప్రభుత్వం ఇంకా స్పష్టత ఇవ్వలేదు.కూటమి ప్రభుత్వం వచ్చే సమయానికి 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి మూడు క్వార్టర్ల ఫీజులు పెండింగ్‌లో ఉన్నాయి. గత ప్రభుత్వం విద్యార్థుల తల్లుల ఖాతాల్లో డబ్బులు వేసేది. దీనివల్ల కాలేజీలు విద్యార్థులపై ఫీజుల కోసం ఒత్తిడి చేసేవి. ఈ సమస్యను గుర్తించిన కూటమి ప్రభుత్వం పాత పద్ధతిని మళ్లీ తీసుకొచ్చింది. విద్యార్థులకు సంబంధం లేకుండా నేరుగా కాలేజీలకే ఫీజులు చెల్లించాలని నిర్ణయించింది. అయితే 2024-25 విద్యా సంవత్సరంలో మొదటి క్వార్టర్ ఫీజులు మాత్రమే విడుదల చేశారు. మిగతా ఫీజులు కూడా త్వరలో విడుదల చేస్తామని ప్రభుత్వం తెలిపింది.

# ఏపీలో మహిళలకు గుడ్‌న్యూస్.. నెలకు రూ.1500 అకౌంట్‌లలోకి జమ.. రెడీగా ఉండండి, కీలక ప్రకటన



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామని ప్రకటించారు. పింఛన్ల పంపిణీ దేశంలోనే అతిపెద్ద కార్యక్రమమని, 64 లక్షల కుటుంబాలకు ప్రతినెలా పింఛను అందిస్తున్నామని తెలిపారు. 'తల్లికి వందనం' కింద పిల్లలకు డబ్బులు జమ చేశామని, దీపం పథకం కింద మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని చెప్పారు. తాజాగా ఆడబిడ్డ నిధి పథకం అమలుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.ఆంధ్రప్రదేశ్‌లో సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేశామన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు. దేశంలోనే పింఛన్ల పంపిణీ అతి పెద్ద కార్యక్రమం అన్నారు. 64 లక్షల కుటుంబాలకు ప్రతినెలా 1వ తేదీన పింఛను ఇస్తున్నామన్నారు. అమరావతిలో జరుగుతున్న కలెక్టర్ల సదస్సులు కీలక వ్యాఖ్యలు చేశారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా చదువుకునే పిల్లలు ఎంతమంది ఉన్నా.. అందరికీ 'తల్లికి వందనం' పథకం కింద డబ్బులు జమ చేశామన్నారు. ప్రతి ఏటా దీపం పథకం కింద మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామన్నారు. 'అన్నదాతా సుఖీభవ' కింద పీఎం కిసాన్‌తో కలిపి ఏడాదికి రూ.20 వేలు ఇస్తున్నామన్నారు. ఇప్పటికే మొదటి విడతలో రూ.7 వేలు జమ చేశామని గుర్తు చేశారు. ఉచిత బస్సు ప్రయాణం అమలు చేసి చూపించామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఆటోడ్రైవర్లకు దసరాకు రూ.15 వేల చొప్పున ఇవ్వబోతున్నామన్నారు.మరోవైపు సూపర్ సిక్స్ పథకంలో భాగంగా ఇచ్చిన మరో హామీ ఆడబిడ్డ నిధిపైనా చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఆడబిడ్డ నిధి' పథకం (నెలకు రూ.1500 చొప్పున) అమలుకు కూడా చర్యలు తీసుకుంటున్నాము అన్నారు. ఈ పథకంపై కసరత్తు చేసి త్వరలోనే దీనిపై క్లారిటీ ఇచ్చే అవకాశం ఉంది అంటున్నారు. ఈ పథకం కూడా అమలు చేస్తే సూపర్ సిక్స్ పథకాల్లో అన్ని పూర్తైనట్లే అంటున్నారు. స్వయంగా చంద్రబాబు ఆడబిడ్డ నిధి పథకం అమలుపై స్పందించడంతో.. త్వరలోనే దీనిపై క్లారిటీ వస్తుదంటున్నారు.25 మందికి పైగా రజకులు ఉన్న చోట ఆధునిక ధోబీఘాట్లను ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ఇస్త్రీ చేసుకోవడానికి షెడ్లు నిర్మిస్తామని.. సోలార్ లేదా విద్యుత్తుతో నడిచే తోపుడు బండ్లు ఇస్తామన్నారు. ఎలక్ట్రికల్ ఇస్త్రీపెట్టెలు కూడా ఇస్తామని హామీ ఇచ్చారు. వడ్డెరలకు క్వారీల్లో రిజర్వేషన్లు అమలు చేస్తామని.. సీనరేజ్‌ను తగ్గించాలన్నారు. చర్చిల నిర్మాణం, మరమ్మతులకు ఆర్థిక సహాయం చేస్తామన్నారు. జెరూసలేం యాత్రికులకు కూడా ఆర్థిక సహాయం అందుతుందన్నారు. క్రైస్తవ ఆస్తుల అభివృద్ధికి ఒక బోర్డు ఏర్పాటు చేస్తామని.. విజయవాడ హజ్‌హౌస్ నిర్మాణం పూర్తి చేస్తామని.. మసీదుల నిర్వహణకు రూ.5 వేల ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. గిరిజనులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. అంతేకాదు రాష్ట్రంలో చిరు వ్యాపారులకు సున్నా వడ్డీ రుణాలిస్తామన్నారు.త్వరలో శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు ఇస్తామన్నారు చంద్రబాబు. శ్మశాన వాటికలకు స్థలాలు కేటాయించాలని కలెక్టర్లకు సూచించారు. జర్నలిస్టుల గృహనిర్మాణాన్ని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అమలు చేయాలని ఆదేశించారు. అంతేకాదు కాపు భవనాలకు అవసరమైన భూముల్ని కేటాయించి పూర్తి చేయాలని సూచించారు. మత్స్యకారులకు సీవీడ్ మంచి జీవనోపాధి.. దాని కోసం ప్రత్యేక శాఖ ఏర్పాటు చేస్తామన్నారు.త్వరలోనే యూనివర్సల్ హెల్త్ కార్డులను అందజేస్తామన్నారు చంద్రబాబు. అన్నదాతా సుఖీభవ పథకంలో రైతుల KYC సమస్యలను పూర్తిగా పరిష్కరించాలని సూచించారు. ప్రతి జిల్లాలో యువతకు ఉద్యోగాలు కల్పించడానికి జాబ్ మేళాలు నిర్వహించాలన్నారు. తోట చంద్రయ్య, అమర్‌నాథ్‌గౌడ్, జాలయ్య యాదవ్, బాల సుబ్బారావు హత్య కేసుల విచారణ జరుగుతోందని సీఎం తెలిపారు. 217 జీవో ప్రకారం బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందించామన్నారు. డాక్టర్ సుధాకర్, డ్రైవర్ సుబ్రహ్మణ్యం కేసులపైనా విచారణ చేస్తున్నామన్నారు.

# ఏపీ ప్రజలకు శుభవార్త చెప్పిన సీఎం చంద్రబాబు.. వచ్చేనెలలో విశాఖకు టాప్ కంపెనీలు!



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి శుభవార్త. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి కంకణం కట్టుకున్న కూటమి ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధిలో భాగంగా అనేక కంపెనీలకు ప్రోత్సాహకాలను అందిస్తూ స్వాగతిస్తోంది. ఈ క్రమంలో త్వరలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గూగుల్ రానుందని ఏపీ సీఎం చంద్రబాబు శుభవార్త చెప్పారు. వచ్చేనెలలో గూగుల్ విశాఖపట్నంలో తన కార్యకలాపాలను ప్రారంభించనుంది అని ఆయన పేర్కొన్నారు.త్వరలో టిసిఎస్ సైతం విశాఖపట్నంలో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలు అభివృద్ధిలో పోటీ పడుతున్నాయని పేర్కొన్న ఆయన రాయలసీమలో కడప ఉక్కు కర్మాగారం తో పాటు కొప్పర్తి, ఓర్వకల్లు లో పరిశ్రమలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని వెల్లడించారు.ఇక విశాఖపట్నం జిల్లాలో ఆర్సెలార్ మిత్తల్ త్వరలో ఉక్కు కర్మాగారాన్ని ఏర్పాటు చేయనుందని సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఇక లాజిస్టిక్ కార్పొరేషన్ ద్వారా పోర్టులు, విమానాశ్రయాల మధ్య మెరుగైన రోడ్డు నెట్వర్క్ అభివృద్ధి చేయాలని, తద్వారా పరిశ్రమలకు యూజ్ ఫుల్ గా ఉంటుందని చంద్రబాబు తెలిపారు. ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పోర్టు, నౌకల తయారీ కేంద్రం, హార్బర్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.ఇక రాష్ట్రంలో జరుగుతున్న భోగాపురం వంటి కొత్త విమానాశ్రయాల నిర్మాణం ఆయా ప్రాంతాలను ఆర్థిక కేంద్రంగా మారుస్తుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.ఇప్పటివరకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రానికి మంచి పెట్టుబడులు వచ్చాయని పేర్కొన్న ఆయన 14 రంగాలలో 10.6 లక్షల కోట్ల పెట్టుబడులకు అనుమతులు ఇచ్చామన్నారు.మొత్తం 122 ప్రాజెక్టులకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని, పునరుత్పాదక విద్యుత్ అభివృద్ధి సంస్థ ద్వారా ఐదు లక్షల 83 వేల మూడు కోట్ల పెట్టుబడులు, పరిశ్రమల శాఖ ద్వారా నాలుగు లక్షల అరవై రెండు వేల 453 కోట్ల పెట్టుబడులు ఆశిస్తున్నామన్నారు. ఈ పెట్టుబడులను సక్రమంగా పర్యవేక్షించాలని కూడా సూచించారు. ప్రతి 15 రోజులకు ఈ పెట్టుబడులకు ఎదురయ్యే సమస్యలను సమీక్షించి, ప్రతి మంగళవారం ఇండస్ట్రీ డే నిర్వహించి పరిశ్రమల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.

## జీఎస్టీ తరహాలో ఆదాయపు పన్నుకు మూడు స్లాబ్‌లు ? సాయిరెడ్డి ప్రతిపాదన..!



అమరావతి :ఏపీలో గతంలో వైసీపీ ప్రభుత్వంలో ఎంపీగా, పార్లమెంటరీ పార్టీ నేతగా, ఉత్తరాంధ్ర పార్టీ ఇన్ ఛార్జ్ గా ఇలా పలు హోదాల్లో హంగామా చేసిన విజయసాయిరెడ్డి.. గత ఎన్నికల్లో ఓటమి తర్వాత సైలెంట్ అయిపోయారు. మధ్యలో మద్యం స్కాంలో విమర్శలు మినహా సైలెంట్ గానే ఉంటూ వచ్చారు. అనంతరం రాజకీయాలకూ, ఎంపీ పదవికీ గుడ్ బై చెప్పేశారు. వ్యవసాయం చేసుకుంటానని చెప్పేశారు. అయితే కొంతకాలంగా సాయిరెడ్డి కేంద్రానికి పలు కీలక విషయాల్లో ప్రతిపాదనలు చేస్తున్నారు.ట్రంప్ సుంకాల మోతతో పాటు ఇప్పటికే పలు అంశాల్లో కేంద్రానికి ప్రత్యామ్నాయ మార్గాలు సూచిస్తున్న విజయసాయిరెడ్డి.. ఇప్పుడు తాజాగా మరో కీలక ప్రతిపాదన చేశారు. కేంద్రం తాజాగా జీఎస్టీ స్లాబ్ లను నాలుగు నుంచి రెండుకు తగ్గించిన నేపథ్యంలో ఆదాయపు పన్ను స్లాబ్ లను కూడా మార్చాలని ఆయన ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కు విజ్ఞప్తి చేస్తూ ఓ ట్వీట్ చేశారు. ఇందులో లాభనష్టాలను కూడా సాయిరెడ్డి వివరించారు.జీఎస్టీకి రెండు స్లాబ్‌లు ఉంటే, ఆదాయపు పన్నుకు ఎందుకు ఉండకూడదని సాయిరెడ్డి తన ట్వీట్ లో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ను ప్రశ్నించారు. ?12 లక్షల వరకు మినహాయింపు, ?12-24 లక్షలకు 10% మరియు ?24 లక్షలకు పైగా 20% ఉండాలని ఆయన కోరారు. తక్కువ స్లాబ్‌లు అంటే సులభంగా రిటర్న్ దాఖలు చేయడం, అధిక సమ్మతి, ప్రభుత్వానికి ఆదాయ ప్రమాదం లేకపోవడం వంటి ప్రయోజనాలు ఉంటాయన్నారు. ఆదాయపు పన్ను శాఖ దృష్టి పన్ను బేస్‌ను పెంచడంపై మాత్రమే ఉండాలని సాయిరెడ్డి సూచించారు.ఇప్పటికే పలు కీలక అంశాలపై సాయిరెడ్డి ప్రతిపాదనలు చేస్తున్నా కేంద్రం వైపు నుంచి మాత్రం ఎలాంటి స్పందన ఉండటం లేదు. ఇప్పుడు మరోసారి కీలకమైన ఆదాయపు పన్ను విషయంలో సాయిరెడ్డి చేసిన ప్రతిపాదనపై ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అయినా స్పందిస్తారా లేదా అనేది చూడాల్సి ఉంది.

## చంద్రబాబు గారు మీకే సాధ్యం.. జగన్ స్పెషల్ రిక్వెస్ట్..!



అమరావతి :మాజీ ముఖ్యమంత్రి జగన్ కీలక వ్యాఖ్యలు చేసారు. రైతులు ధరల పతనంతో పడుతున్న ఇబ్బందుల పైన స్పందించారు. ఈ పరిస్థితికి సీఎం చంద్రబాబు కారణమని ఆగ్రహం వ్యక్తం చేసారు. కర్నూలులో కిలో ఉల్లి మూడు రూపాయలేనా! రూపాయిన్నరకే కిలో టమోటానా! ఇవేం ధరలు? రైతు అనేవాడు బతకొద్దా? అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. పంటలకు గిట్టుబాటు ధరలు దక్కని పరిస్థితులను ప్రస్తావిస్తూ ప్రభుత్వం మందు కొత్త డిమాండ్ ఉంచారు.ఉల్లి, టమోటా ధరల పతనం పైన మాజీ సీఎం జగన్ స్పందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ను ఉద్దేశించి ట్వీట్ చేసారు. అందులో.. " చంద్రబాబుగారూ.. పంటలకు ధరల పతనంలో మీరు సాధించిన రికార్డులు ఇంకెవ్వరికీ సాధ్యం కావు. కర్నూలులో కిలో ఉల్లి మూడు రూపాయలేనా! రూపాయిన్నరకే కిలో టమోటానా! ఇవేం ధరలు? రైతు అనేవాడు బతకొద్దా?. కొన్ని వారాలుగా రైతులు లబోదిబో మంటున్నా మీరు కనికరం కూడా చూపడంలేదు కదా? ఒక ముఖ్యమంత్రిగా ఉంటూ రైతులను ఆదుకోవడంలో ఇంత నిర్లక్ష్యం చూపుతారా? ఇక ప్రభుత్వం ఉండికూడా ఏం లాభం? ప్రజలు, రైతులు కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోని ప్రభుత్వం ఉన్నా లేనట్టేకదా?.. అంటూ నిలదీసారు. దీనికి కొనసాగింపుగా.. క్వింటా ఉల్లిని రూ.1,200కు కొనుగోలు చేస్తామంటూ మీరు ప్రకటనల మీద ప్రకటనలు చేశారని గుర్తు చేసారు.కానీ, తూతూమంత్రంగా చేసి, అదే కర్నూలు మార్కెట్లో వేలం వేయించారు. ఎవ్వరూ కొనడం లేదు, ఏమీ చేయలేమన్న అభిప్రాయాన్ని కలిగించడానికి మీరు చేసిన ప్రయత్నం కాదా ఇది?. ఉల్లికి అసలు ధరే లేకపోతే ఇప్పుడు బిగ్ బాస్కెట్, ఇతరత్రా స్టోర్ లో ఆన్‌లైన్‌లో నెట్లోకి వెళ్లి చూస్తే స్టోర్‌లో కిలో రూ.29 నుంచి రూ.32కు ఎలా అమ్ముతున్నారు? రైతు బజార్లో కూడా కిలో రూ.25లకు తక్కువ అమ్మడం లేదు కదా? మరి రైతులకు ఎందుకు ధర రావడం లేదు? మీ తప్పు కాదా చంద్రబాబుగారూ? ఇంత జరుగుతున్నా రైతులను ఆదుకోవడానికి మీరు కనీసం దృష్టిపెట్టకపోడం అన్యాయం.అటు టమోటా ధరలు కూడా దారుణంగా పడిపోయినా పట్టించుకోవడం లేదు. కొనేవారు లేక పంటలను రోడ్డుమీదే పారబోస్తున్నారు. చంద్రబాబు గారూ..తక్షణం రైతుల పంటలను కొనుగోలుచేసి వారికి అండగా నిలబడి మానవత్వాన్ని చూపండి అంటూ వైయస్ జగన్ ట్వీట్ చేశారు.


## హైదరాబాద్ ఫ్యూచర్ సిటీకి మరో మార్గం.. ఆ గ్రామాలకు మహర్దశ



హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఫ్యూచర్ సిటీకి చేరుకోవడానికి కొత్త దారి సిద్ధమవుతోంది! నాగార్జునసాగర్ రహదారి నుండి తక్కళ్లపల్లి మీదుగా మేడిపల్లి వరకు రోడ్డును అభివృద్ధి చేస్తున్నారు. దీనివల్ల సిటీకి సులువుగా చేరుకోవచ్చు. అంతేకాదు, అమరావతికి గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే కూడా రానుంది. ఈ రహదారి నిర్మాణంతో ప్రాంతం అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భారత్ ఫ్యూచర్ సిటీని నాగార్జునసాగర్-హైదరాబాద్ రహదారితో అనుసంధానం చేయడానికి ఒక కొత్త రహదారిని నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా సాగర్ రహదారి నుంచి రంగారెడ్డి జిల్లా యాచారం మండలం తక్కళ్లపల్లి మీదుగా మేడిపల్లి వరకు ఉన్న ఆర్అండ్‌బి మార్గాన్ని నాలుగు వరుసలుగా విస్తరిస్తారు. మేడిపల్లికి అర కిలోమీటరు ముందుగా కొత్త రహదారిని నిర్మించి దానిని నేరుగా ఫ్యూచర్ సిటీకి అనుసంధానిస్తారు. గతంలో ఫ్యూచర్ సిటీని అనుసంధానించేందుకు కందుకూరు (శ్రీశైలం రహదారి) నుంచి యాచారం (నాగార్జునసాగర్ రహదారి) వరకు ఉన్న రహదారిని 100 అడుగులు విస్తరించాలని 2020లో ప్రతిపాదించారు. కందుకూరు నుంచి మీర్ ఖాన్ పేట వరకు ఈ పనులు పూర్తయ్యాయి. అయితే మిగిలిన పనులు భూసేకరణ, విద్యుత్ స్తంభాలను మార్చడానికి పెద్ద మొత్తంలో నిధులు అవసరం కావడంతో నిలిచిపోయాయి. ఈ ఆర్థిక భారాన్ని తగ్గించుకోవడానికి ఇప్పుడు తక్కళ్లపల్లి మీదుగా రహదారికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు సమాచారం.ఈ కొత్త రహదారి అందుబాటులోకి వస్తే ఫ్యూచర్ సిటీకి చేరుకోవడానికి సులభమైన, వేగవంతమైన మార్గం లభిస్తుంది. ఈ ప్రాంతంలో పరిశ్రమలు, వ్యాపారాలు అభివృద్ధి చెందడానికి తోడ్పడుతుంది. ప్రయాణికులు సురక్షితంగా, తక్కువ సమయంలోనే గమ్యాన్ని చేరుకోగలుగుతారు. ఈ కొత్త రహదారి నిర్మాణం వల్ల ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు పెరిగే అవకాశం ఉంది. అలాగే చుట్టుపక్కల ప్రాంతాల ఆర్థిక వ్యవస్థకు కూడా ఇది ఊతమిస్తుందని భావిస్తున్నారు. దాంతో పాటుగా.. ఈ రహదారి వెళ్లే గ్రామాలు ఊహించనంతగా అభివృద్ధి చెందుతాయి.ఇక ఫ్యూచర్ సిటీ నుంచి ఏపీ రాజధాని అమరావతికి గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే నిర్మించనున్నారు. మొత్తం 12 వరుసలతో ఈ రహదారి నిర్మించనుండగా.. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి గడ్కరీని కలిసి ప్రాజెక్టుపై చర్చించారు. యాచారం, మునుగోడు మీదుగా.. సూర్యాపేట- అమరావతి-బందర్ పోర్టు వరకు ఈ రహదారిని ప్రతిపాదించారు. త్వరలోనే %చీనా×% అధికారులు తెలుగు రాష్ట్రాల్లో పర్యటించి.. ప్రాథమిక అలైన్‌మెంట్ ఖరారు చేయనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

## ఇంద్రకీలాద్రి దసరా వేడుకలకు వెళ్తున్నారా





అమరావతి :దసరా ఉత్సవాలకు ఇంద్రకీలాద్రికి ప్రత్యేక గుర్తింపు ఉంది. కనకదుర్గ అమ్మవారి దర్శనం కోసం పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తారు. ఈ సారి దసరా ఉత్సవాలకు ఆలయ అధికారులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. సాంకేతికతను వినియోగిస్తున్నారు. తాజాగా ఉత్సవాల సమాచారం, సేవల గురించి మొబైల్ యాప్, చాట్‌బాట్‌ను అందుబాటులోకి తీసుకు వచ్చారు. బీ దసరా 2025 అనే పేరిట ప్లేస్టోర్, యాప్ స్టోర్‌లో యాప్ ఉంది. భక్తులకు అవసరమైన అన్ని సేవల వివరాలు అందులో ఉంచారు.ఇంద్రకీలాద్రి పై భక్తులకు ఆలయ అధికారులు పూర్తి ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్సవాల వేళ కొండ కు వచ్చే భక్తులకు అన్ని రకాల సేవలు.. సమాచారం అందించేందుకు చాట్‌బాట్ సేవలను ఈ నంబరుతో 94418 20717 అందుబాటులోకి తీసుకొచ్చారు. దీన్ని ఏఐ ఆధారిత సంభాషణ వేదికగా రూపొందించారు. ఈ నంబర్‌ను మొబైల్‌లో సేవ్ చేసుకున్నా తర్వాత మీ వాట్సాప్‌లో అమ్మ లేదంటే హాయ్ అనే మెసేజ్ చేయాలి. వాట్సాప్‌లో మెసేజ్ చేయగానే తెలుగు, ఆంగ్లం ఏ భాషలో సమాచారం కావాలని అడుగుతుంది. తర్వాత మెయిన్ మెనూ ఆప్షన్ కనిపిస్తుంది. దానిని టచ్ చేస్తే, వరుసగా దర్శనం, విరాళాలు, గ్రీవెన్స్, సదుపాయాలు, సేవలు, పండగలు వంటి ఆప్షన్లు కనిపిస్తాయి. వాటిలో దేనినైనా టిక్ చేస్తే ఆ వివరాలన్నీ మొత్తం మెసేజ్ రూపంలో వస్తాయి. యాప్‌లో సేవలన్నీ చాట్‌బాట్‌లోనూ అందుబాటులో ఉంచారు.దర్శన సమయాలు, టిక్కెట్ల కొనుగోళ్లు, వీఐపీ దర్శనాలు, పూజల షెడ్యూల్ సంబంధించిన వివరాలు అందుబాటు ఉంచారు. అమ్మవారి అలంకారాలు, వాటికి సంబంధించిన ఫొటోలతో పాటుగా ప్రసాదాల కౌంటర్లు ఎక్కడెక్కడ ఉన్నాయి, అక్కడ రద్దీ పరిస్థితి తెలుసుకోవచ్చు. ఇక.. అన్నప్రసాదం హాళ్ల వివరాలు, రియల్ టైమ్ క్యూలైన్ అప్‌డేట్స్ సైతం ఇస్తారు. దేవస్థానం బస్సులు, వాటిని లైవ్ ట్రాకింగ్ చేసుకొనే సౌకర్యం ఉంది. పార్కింగ్ సమాచారం, మ్యాప్ నావిగేషన్ సౌకర్యం కల్పించారు. ఈసారి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు ఈనెల 22 నుంచి అక్టోబర్?2 వరకు జరగనున్నాయి. దసరా సందర్భంగా నిర్వహించే శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఈసారి ఏఐ టెక్నాలజీని పెద్ద ఎత్తున వినియోగించేలా అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

## తెలంగాణలో కొత్త రైల్వే లైన్.. ఈ ప్రాంతాల మీదుగానే, ఊహించనంత వేగంగా అభివృద్ధి




హైదరాబాద్: తెలంగాణలో వికారాబాద్ నుండి కృష్ణా వరకు కొత్త రైల్వే లైన్ ఏర్పాటు కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో కొడంగల్ మీదుగా అలైన్‌మెంట్ మార్చడంతో స్థానిక ప్రజలు సంతోషంగా ఉన్నారు. దుద్యాల మండలంలో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించడంతో రవాణా సౌకర్యాలు మెరుగుపడనున్నాయి. తెలంగాణలో కొత్త రైల్వే లైన్ అందుబాటులోకి రానుంది. వికారాబాద్ నుంచి నారాయణపేట జిల్లాలోని కృష్ణా (కర్ణాటక సరిహద్దు) వరకు కొత్త రైల్వే లైన్ నిర్మించాలనే ఆరున్నర దశాబ్దాల కల సాకారం కానుంది. ముఖ్యమంత్రి స్వయంగా చొరవ తీసుకుని ఈ ప్రాజెక్టు అలైన్‌మెంట్‌ను మార్చడంతో కొడంగల్ నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం దుద్యాల మండలంలో భారీ పారిశ్రామిక కారిడార్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ ప్రాంతంలో సులభమైన రవాణా సౌకర్యాలను కల్పించడానికి, రైల్వే లైన్ ఈ పారిశ్రామికవాడ మీదుగా వెళ్లేలా రైల్వేశాఖ అలైన్‌మెంట్‌ను మార్చింది. ఇప్పటికే దుద్యాల మండలంలో రోడ్ల అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇప్పుడు రైల్వే లైన్ కూడా రావడంతో రవాణా వ్యవస్థ మరింత బలోపేతం కానుంది. ఈ ప్రాంతంలో కొత్త పరిశ్రమలు స్థాపించడానికి, ఉద్యోగ అవకాశాలు పెంచడానికి ఇది చాలా దోహదపడుతుంది. కొడంగల్ ప్రాంత యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం దుద్యాల మండలంలో మల్టీపర్పస్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు నోటిఫికేషన్ జారీ చేసింది. దీనికోసం 1,177.35 ఎకరాలు అవసరం కాగా.. ఇప్పటికే 974 ఎకరాలను సేకరించింది. ఈ పారిశ్రామిక పార్కు మీదుగా రైల్వేలైన్‌ను నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం రైల్వేశాఖకు విజ్ఞప్తి చేసింది. ఈ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని, రైల్వే శాఖ అలైన్‌మెంట్‌ను మార్చింది. వికారాబాద్, నస్కల్, పరిగి, తుంకిమెట్ల, కొడంగల్, టేకుల్‌కోడ్, మద్దూరు, బాలంపేట, అన్నాసాగర్, నారాయణపేట, మక్తల్ మీదుగా ట్రైన్ లైన్ వేయనున్నారు. ఈ కొత్త అలైన్‌మెంట్‌తో ఈ ప్రాంత ప్రజలకు రవాణా సౌకర్యాలు మరింత అందుబాటులోకి రానున్నాయి. ఇంతకుముందు, కొడంగల్ ప్రాంత ప్రజలు రైలు ప్రయాణం చేయాలంటే తాండూరుకు, పరిగి ప్రాంత ప్రజలు వికారాబాద్‌కు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు తమ ఊళ్ల మీదుగానే రైళ్లు వెళ్లనుండటంతో ఆయా ప్రాంతాల ప్రజలు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పారిశ్రామిక కారిడార్ ఏర్పాటుతో యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు, ఉద్యోగుల రాకపోకలకు రవాణా సౌకర్యాలు మెరుగవుతాయి.పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. రైల్వే లైన్ నిర్మాణం తమ జిల్లా ప్రజల చిరకాల వాంఛ అని, దీనిని ఎట్టి పరిస్థితుల్లోనూ సాధించి తీరుతామని అన్నారు. ఈ రవాణా మార్గం మెరుగుపడితే పరిగి నియోజకవర్గం అభివృద్ధికి ఇది ఒక సోపానంగా మారుతుందని యువతకు మంచి అవకాశాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు.

# Is Kash Patel Set To Be Ousted As FBI Director After Charlie Kirk Assassination Lapse?



FBI Director Kash Patel is under scrutiny following the assassination of Charlie Kirk, a Trump ally. The FBI chief is set to face a congressional hearing about the investigation into Kirk's killing. Despite Trump's support for Patel's nomination and the capture of the gunman, questions remain about his leadership.Charlie Kirk, a right-wing activist, was shot on September 10 while speaking at Utah Valley University. The FBI identified Tyler Robinson as the shooter two days later. Initially, two suspects were wrongly detained and released. Many within the FBI expressed surprise at how calmly Patel took credit for finding the shooter.The congressional hearings will examine Patel's management of both Kirk's assassination case and the FBI in general. Despite Trump's backing, criticism persists over Patel's public statements during the investigation, especially after two false arrests were made by the agency."I am very proud of the FBI," Trump said in an interview with Fox News. He added, "Kash and everyone else, they have done a great job." White House communications director Steven Chung also voiced support for Patel, stating that he and his team worked tirelessly to bring Kirk's murderer to justice.A Fox News report revealed that sources close to President Trump mentioned a lack of confidence in Patel from key figures like Attorney General Pam Bondi and her deputy Todd Blanche. "The White House, Bondi, Blanche have no confidence in Kash," one source said, noting Bondi's particular disdain for him.Deputy Director Dan Bongino might also be on shaky ground due to disagreements with Bondi over Epstein files. This internal discord adds to the challenges facing Patel as he navigates these turbulent times within the agency.The assassination of Charlie Kirk isn't Patel's first controversy. He previously faced criticism over handling Epstein files and has been sued by three former FBI agents. These agents claimed that firings within the agency were politically motivated to secure Patel's position.The lawsuit filed by former acting Director Brian Driscoll and others alleged that Patel fired them to protect his job. They claimed he told employees that removing agents involved in cases concerning Trump was necessary for his own job security.

# Urea Distribution to All Farmers Underway: District Collector Announces



Royal Journalism (Bapatla), September 16 –District Collector Dr. V. Vinod Kumar announced on Tuesday that urea distribution is being carried out for every farmer who has sown crops in the district. The distribution is being done under the supervision of the Agriculture Department through RSK and PACS centers.According to the announcement, a total of 465.700 metric tons of urea have been distributed to 4236 farmers through 27 centers across the district. An additional 60 metric tons of urea are still available in stock.The District Collector emphasized that farmers should be informed in advance about the details of the nearest Farmer Service Centers to ensure timely access to urea supplies.This initiative aims to provide essential nutrients to crops and promote agricultural growth in the region.

# Siddaramaiah's Conversion Remark Sets Off Political Firestorm in Karnataka



A single remark by Karnataka Chief Minister Siddaramaiah has ignited a political storm. By declaring that religious conversion is an individual's right and questioning why conversions happen if equality truly exists in Hindu society, he set off a chain reaction that quickly turned into a fierce war of words.The BJP pounced first. Leader of Opposition R Ashoka accused Siddaramaiah of "selective courage" - attacking Hinduism while sparing Islam. "Does he have the guts to question Muslims the same way?" Ashoka thundered, admitting caste discrimination was real but charging that Siddaramaiah deliberately overlooked "fundamentalist issues" in Islam.BJP state president BY Vijayendra sharpened the attack, accusing the CM of appeasement politics. He alleged that Congress leaders consistently highlight Hindu inequalities but never speak of practices in Islam that, he claimed, exploit women or put religion above the nation.Soon, JD(S) joined the chorus, charging Siddaramaiah with misleading Hindus and "fanning religious fires" for electoral mileage. The party pinned long-standing inequalities on Congress's decades-long rule, portraying Siddaramaiah as part of the problem, not the solution.Behind the political sparring lies a deeper reality: Siddaramaiah's comment has touched the raw nerve of India's conversion debate, where caste discrimination, equality across religions, and minority rights collide. As the uproar grows louder, the controversy has turned into yet another flashpoint where politics and religion blur, each side seeking to rally its supporters.

# US Trade Advisor Peter Navarro Criticises India's Trade Policies Ahead Of Key Negotiations With US



White House trade advisor Peter Navarro has once again criticised India's trade policies. His comments come just before Brendan Lynch, the American chief negotiator, is set to visit India. Navarro accused Indian refiners of collaborating with Russian counterparts after the invasion, claiming they profit unfairly from the US and use that money to buy Russian oil, which in turn funds weapons.The US imposed significant tariffs on Indian products as a penalty for India's purchase of Russian oil. Initially scheduled for late August, a US team visit was postponed due to these tensions. The tariffs included a 25% increase in early August and an additional 25% by the end of the month. These measures are part of a broader global trade reset by the US.Since March-April, India and the US have been engaged in negotiations for an interim trade deal. The talks have faced delays, leading to what some describe as "punitive" tariffs from the US side. One major sticking point is the US demand for access to India's agricultural and dairy markets, which Prime Minister Modi has vowed to protect.India's exports to the US dropped from $8.01 billion in July to $6.86 billion in August. The full effect of higher tariffs will be clearer next month since additional tariffs were implemented at the end of August. Despite these challenges, both sides aim to fast-track discussions with hopes of reaching an initial agreement by October-November. Assistant US Trade Representative Brendan Lynch is expected to meet with India's chief negotiator Rajesh Agrawal during his one-day visit on September 15. Agrawal confirmed their intention to expedite talks but did not provide further details. The original goal was to finalise a pact by September; however, this timeline has now shifted.Navarro's remarks highlight ongoing tensions between India and the US over trade practices and tariffs. As negotiations continue, both countries are working towards resolving their differences while protecting their respective economic interests.

# Indian Army Tore Masood Azhar's Family Into Pieces In Op Sindoor: JeM Commander





JeM Commander Masood Ilyas Kashmiri has reportedly claimed that the Indian Army tore the family of Masood Azhar's family into pieces during Operation Sindoor, launched by India to eliminate the terrorist infrastructure deep inside Pakistan.In a viral video, JeM commander Masood Ilyas Kashmiri talks about the May 7 Indian attack. "Embracing terrorism, we fought Delhi, Kabul and Kandahar to protect the borders of this country. After sacrificing everything, on May 7, Maulana Masood Azhar's family was torn apart by Indian forces in Bahawalpur," Hindustan Times quoted Kashmiri as saying in Urdu.Following the deadly terrorist attack on April 22 in Pahalgam, India, on May 7, hit nine terrorist infrastructure in Pakistan-occupied-Kashmir and Pakistan, killing over 100 terrorists. It was reported that at least 10 family members of Azhar were killed in the attack, including his wife.The strikes, executed using stand-off weapons, drones, and precision-guided munitions, focused on dismantling terror infrastructure while avoiding Pakistani military installations. Key locations hit included Muridke, near Lahore, which houses Lashkar-e-Taiba's (LeT) sprawling headquarters, and Bahawalpur, JeM's primary stronghold in Pakistan's Punjab province.Additional targets in PoK-Kotli and Muzaffarabad-harbored long-standing LeT and JeM training camps. Other facilities destroyed included a Hizbul Mujahideen base in Sialkot and LeT's Markaz Ahle Hadith in Barnala Codenamed Operation Sindoor, the mission paid tribute to the Hindu women widowed in the Pahalgam terror attack, with the vermilion symbolizing marital sacrifice. The government emphasized that the strikes were a defensive response aimed at disrupting future cross-border terrorism.Following India's assault, Pakistan tried to attack the border regions but India successfully neutralised drone, and missile attacks.India targeted runways, hangars, command and control centres, radar bases, missile sites and weapon storage areas. New Delhi also struck Pakistani military bases at Rafiqui, Murid, Rahim Yar Khan, Sukkur and Chunian while causing damage to the air bases in Skardu, Bholari, Jacobabad and Sargodha.Masood Azhar is the founder of organisation Jaish-e-Mohammed, a Pakistan-based Islamic Deobandi jihadist organisation.

# Ratan Tata's Former Manager Shantanu Naidu Roasts Viral Gemini AI Saree Trend

Shantanu Naidu, who served as the manager of the late industrialist Ratan Tata, delivered a humorous take on the viral Gemini AI saree trend. If you've been scrolling social media recently, chances are you've seen countless AI-generated images of people in elegant sarees. This trend is fueled by Nano Banana, Google DeepMind's latest image-editing tool within the Google Gemini app, which lets users transform ordinary selfies into dreamy portraits, often with flowing hair and Bollywood-style backdrops.While many have embraced the trend, Naidu offered a witty critique that struck a chord with viewers. In a video shared on Instagram, he pointed out that most of the participants live in India, where sarees are easily available, and yet they rely on AI to create digital versions of outfits they already own."Tum log India me hai. America mein nahi hai. India! Land of the saree. Tumhare kapaat mein at least 15 saree hai. Itna lazy ho gaya tum... AI ko generate karne ko bola jo kapda tumhare kapaat mein..." Naidu exclaimed, using accented Hindi for comic effect. Loosely translated, he said: "You live in India, not America. India-the land of the saree. You have at least 15 sarees lying in your cupboard. How lazy are you that you need AI to generate an outfit you already have?"Naidu's lighthearted rant continued



as he drew a parallel with taking a photo with a pet. "The dog is right there. Just go sit next to him and take a picture!" he joked, highlighting the absurdity of using AI for something so simple. He then urged those using AI to generate saree photos to simply wear their own sarees. "Original saree mein tum aur sundar dikhta hai. Saree pehno, photo nikalo" - roughly: "You look more beautiful in your original saree. Just wear a saree and click a photo."He noted that using AI to generate pictures in white wedding gowns would be understandable, as most Indians don't own gowns, but the AI saree trend left him baffled.The Instagram video included a playful disclaimer: "Mai toh masti mai bolta hai" ("I'm just joking"), yet it resonated with thousands of viewers, who flooded the comments with amusement. One wrote, "Inner me: Finally someone said it," while another added, "Bro just casually spilled the truth and sipped his tea."

# CM Nitish Kumar Regrets Past Alliance With RJD-Congress, Reaffirms Loyalty to NDA



Bihar Chief Minister Nitish Kumar on Sunday expressed regret over his past political alignments with the RJD-Congress coalition, accusing them of "indulging in mischief when we shared power." Speaking at a rally in Purnea, Kumar firmly reiterated his commitment to the JD(U)-BJP alliance and assured Prime Minister Narendra Modi of his unwavering support.In a lighter moment, Kumar quipped that his earlier shift in alliances was partly influenced by colleagues within his own party. Gesturing towards Union Minister Rajiv Ranjan Singh 'Lalan'-whom he had replaced as JD(U)'s national president two years ago-the Chief Minister's remark evoked smiles and applause from the Prime Minister.Nitish Kumar's political journey has been marked by several realignments. In 2013, he severed ties with the BJP over Modi's prime ministerial candidacy, citing the Gujarat riots of 2002. Two years later, he joined the RJD-Congress-led Mahagathbandhan that won the 2015 Bihar elections.By 2017, however, Kumar walked out of the alliance, citing differences with RJD leader Tejashwi Yadav, and returned to the NDA fold. The JD(U)-BJP alliance subsequently secured victory in the 2020 Bihar Assembly polls.In 2023, Kumar briefly rejoined the RJD-Congress bloc but once again returned to the NDA, positioning himself alongside Modi ahead of the upcoming elections.

"No Going Back Now"

Reflecting on his political journey, Kumar reminded the gathering that the JD(U)-BJP coalition was first formed in Bihar in November 2005. Admitting to having switched sides "once or twice," he stressed that those days are over.For one or two times, I went to the other side... But that is a thing of the past. I could never be comfortable with those people... I am now back. And I will not go anywhere henceforth," he said, as quoted by PTI.With Bihar heading into assembly elections in a few weeks, Kumar's remarks appear aimed at consolidating his base and underlining his long-term commitment to the NDA, despite his history of shifting alliances.

# US President Trump Sues NYT, Calls Newspaper "Mouthpiece For Radical Left Democrats"

US President Donald Trump has announced that he is suing the New York Times for $15 billion, alleging decades of biased coverage and defamation. Taking to Truth Social, Trump described the newspaper as the "worst and most degenerate" in American history and accused it of acting as a "mouthpiece for the radical left Democrat Party."The lawsuit stems from what Trump views as a consistent pattern of misrepresentation and negative reporting. He specifically called out the Times for its front-page endorsement of Kamala Harris during the 2024 presidential elections, claiming that such endorsements are politically motivated and part of a broader effort to undermine him.In his statement on Truth Social, Trump wrote, "Today, I have the Great Honor of bringing a $15 Billion Dollar Defamation and Libel Lawsuit against The New York Times, one of the worst and most degenerate newspapers in the History of our Country, becoming a virtual 'mouthpiece' for the Radical Left Democrat Party. I view it as the single largest illegal Campaign contribution, EVER. "Trump's legal action comes amid a broader context of ongoing tensions between him and major media outlets, which he frequently accuses of being biased against him. Over the years, Trump has repeatedly criticized mainstream media for what he perceives as unfair and politically motivated reporting, often labeling such coverage as "fake news."Legal experts note that defamation and libel lawsuits against major newspapers are notoriously difficult to win in the United States, particularly for public figures. To succeed, Trump would need to demonstrate that the New York Times knowingly published false information with "actual malice" - a high bar



set by US law for public officials.While the outcome of this lawsuit remains uncertain, it marks another high-profile confrontation between Trump and the media, highlighting ongoing disputes over press freedom, political bias, and accountability in reporting.The case is expected to draw national attention, further intensifying debates about media credibility and the influence of major news outlets in shaping public opinion during election cycles.

# India Waging War Against Its Own People In Kashmir, Goa, Punjab Since 1947: Arundhati Roy In Viral Video


Renowned author and activist Arundhati Roy has ignited a firestorm of criticism following her controversial remarks alleging that the Indian state has "perpetually waged war" on its own citizens since gaining independence in 1947.In a resurfaced video that has gone viral on social media, Roy asserts that regions such as Kashmir, Manipur, Nagaland, Mizoram, Telangana, Punjab, Goa, and Hyderabad have been subjected to military action by the Indian government, which she characterizes as an "upper caste Hindu state perpetually at war."Roy further claimed that, unlike India, Pakistan has not deployed its military against its own people. She argued that India, despite being a democracy, has repeatedly used its army against marginalized communities, including tribals in the Northeast and Telangana, Muslims in Kashmir and Hyderabad, Christians in Goa, and Sikhs in Punjab.The video was shared by writer Anand Ranganathan on X (formerly Twitter), who ridiculed Roy's assertions with



the caption, "When irresistible weed meets immovable hallucination." He also criticized her interpretation of the 1961 liberation of Goa, suggesting she framed it as a communal conflict rather than a strategic military operation.Former Indian Foreign Secretary and current JNU Chancellor Kanwal Sibal joined the chorus of condemnation, reposting Ranganathan's video and lambasting Roy's statements as "venomous against her own country" and "deeply anti-Hindu."Sibal accused Roy of supporting terrorism and promoting a distorted, communal narrative. He challenged her claim about Pakistan's military conduct by citing several Pakistani operations against its own citizens, including Operation Zarb-e-Azb in North Waziristan (2014), Operation Rahat-e-Nijat in South Waziristan (2009), and the 2006 offensive in Balochistan that led to the death of Nawab Akbar Bugti. He also referenced the ongoing Operation Azm-e-Istehkam launched in June 2024.Social media users echoed Sibal's outrage, with many accusing Roy of historical revisionism and demanding punitive action, including revocation of her citizenship. Critics described her comments as hypocritical and inflammatory, suggesting that she deliberately makes provocative statements to remain in the public eye.The controversy has reignited debates around freedom of expression, nationalism, and the role of intellectuals in shaping public discourse, with Roy once again at the center of a polarizing storm.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM







# ఐసీసీని ఢీకొట్టిన పీసీబీ



ఆసియా కప్ 2025 టోర్నమెంట్‌లో పాకిస్తాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ), అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసీసీ) మధ్య తలెత్తిన వివాదం ఇప్పుడు క్రికెట్ ప్రపంచాన్ని ఆందోళనకు గురిచేస్తోంది. మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌ను తొలగించాలని పీసీబీ చేసిన విజ్ఞప్తిని ఐసీసీ తిరస్కరించే అవకాశం ఉందని వచ్చిన వార్తలు పాకిస్థాన్ జట్టు టోర్నమెంట్ నుంచి తప్పుకునే ప్రమాదాన్ని పెంచుతున్నాయి.సెప్టెంబర్ 14న దుబాయ్‌లో జరిగిన భారత్-పాకిస్తాన్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ తర్వాత ఈ వివాదం మొదలైంది. మ్యాచ్ ముగిసిన అనంతరం భారత ఆటగాళ్లు పాకిస్తాన్ ఆటగాళ్లతో కరచాలనం చేయడానికి నిరాకరించారనే ఆరోపణలు వచ్చాయి. దీనిపై పీసీబీ తీవ్రంగా స్పందించింది. పీసీబీ అధ్యక్షుడు మొహ్సిన్ నఖ్వీ సోషల్ మీడియాలో ఓ ప్రకటన విడుదల చేస్తూ .. ఈ ఘటన ఐసీసీ ఆచార నియమావళి, ఎంసీసీ స్పిరిట్ ఆఫ్ క్రికెట్ నియమాలను ఉల్లంఘించడమేనని ఆరోపించారు. ఈ సంఘటనలో మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్ పాత్ర ఉందని, అతడిని తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. అయితే, కరచాలనం తప్పనిసరి కాదని, టాస్ సమయంలో ఒక కెప్టెన్ మరొక కెప్టెన్‌తో చేతులు కలపడానికి నిరాకరించకుండా ఉండటానికి పైక్రాఫ్ట్ పాకిస్తాన్ కెప్టెన్‌కు కేవలం ఒక సందేశం పంపి ఉండవచ్చునని క్రిక్‌బజ్ నివేదికలో పేర్కొనబడింది.కరచాలనం తప్పనిసరి కాదు: మ్యాచ్‌కు ముందు లేదా తర్వాత ప్రత్యర్థి జట్టుతో చేతులు కలపడం క్రీడాస్ఫూర్తిలో ఒక భాగమైనప్పటికీ.. అది ఐసీసీ లేదా ఎంసీసీ నిబంధనల ప్రకారం తప్పనిసరి నియమం కాదు. ఆటగాళ్లు చేతులు కలపకపోతే అది క్రమశిక్షణ చర్యకు దారితీయదు. ఐసీసీ ఈ విషయాన్ని పీసీబీకి స్పష్టం చేసే అవకాశం ఉంది.రిఫరీ పాత్ర: ఒక మ్యాచ్ అధికారిని మార్చాలన్న పీసీబీ డిమాండ్‌ను అంగీకరిస్తే.. అది భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులకు తప్పుడు ఉదాహరణ అవుతుందని ఐసీసీ భావిస్తోంది. పైక్రాఫ్ట్‌ను తొలగించడానికి తగిన కారణాలు లేవని ఐసీసీ అభిప్రాయపడుతోంది.పీసీబీ తన డిమాండ్‌ను ఐసీసీ తిరస్కరించిన పక్షంలో యూఏఈతో జరిగే తదుపరి మ్యాచ్‌ను బహిష్కరిస్తామని బెదిరించినట్లు వార్తలు వస్తున్నాయి. ఒకవేళ ఈ బెదిరింపు నిజమైతే దాని పర్యవసానాలు చాలా తీవ్రంగా ఉంటాయి. పాకిస్తాన్ జట్టు మ్యాచ్ ఆడటానికి నిరాకరిస్తే, ఆ జట్టుకు ఆ మ్యాచ్‌లో ఓటమి లభిస్తుంది. దీంతో యూఏఈకి వాక్ ఓవర్ లభిస్తుంది. ఇది పాకిస్తాన్ జట్టు నేరుగా టోర్నమెంట్ నుంచి నిష్క్రమించడానికి దారితీస్తుంది. పాకిస్తాన్ నిష్క్రమించినట్లైతే, యూఏఈ గ్రూప్ స్టేజ్ నుంచి నేరుగా సూపర్-4కు అర్హత సాధిస్తుంది. ఈ వివాదం కారణంగా టోర్నీ భవిష్యత్తుపై అనిశ్చితి నెలకొంది. పాకిస్తాన్ తమ నిర్ణయానికి కట్టుబడి ఉంటే, ఆసియా కప్ ప్రతిష్ఠకు భంగం కలిగే ప్రమాదం ఉంది.ప్రస్తుతానికి ఐసీసీ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. అయితే ఐసీసీ పీసీబీ డిమాండ్‌ను తిరస్కరించే అవకాశం ఎక్కువగా కనిపిస్తోంది. ఒకవేళ అదే జరిగితే పీసీబీ ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి. పాకిస్తాన్ మ్యాచ్ ఆడినా బహిష్కరించినా ఈ వివాదం క్రికెట్ ప్రపంచంలో చర్చనీయాంశంగా మారనుంది. ఈ పరిస్థితి క్రికెట్ అభిమానుల్లో ఆందోళన కలిగిస్తోంది.

## ఆసియా కప్‌ను వదులుకుంటే పాకిస్తాన్ సర్వనాశనమే: ఎందుకు?

భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో షేక్ హ్యాండ్ వివాదం తర్వాత పాకిస్తాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌ను తొలగించాలని డిమాండ్ చేసింది. ఈ డిమాండ్‌ను అంగీకరించకపోతే యూఏఈతో జరిగే మ్యాచ్‌ను బహిష్కరిస్తామని బెదిరించింది. అయితే పీసీబీ ఈ బెదిరింపును ఆచరణలోకి తేవడం దాదాపు అసాధ్యమని క్రికెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ బెదిరింపు వెనుక పీసీబీ ఎంతటి రిస్క్‌ను ఎదుర్కోవాల్సి వస్తుందో ఈ 5 ప్రధాన కారణాలు స్పష్టం చేస్తాయి.ఐసీసీని ఢీకొట్టిన పీసీబీ: ఆసియా కప్ నుంచి పాకిస్తాన్ నిష్క్రమణ గ్యారంటీ?ఐసీసీని ఢీకొట్టిన పీసీబీ: ఆసియా కప్ నుంచి పాకిస్తాన్ నిష్క్రమణ గ్యారంటీ?

1.ఆర్థిక పతనం

ఆసియా కప్ అనేది కేవలం ఒక క్రీడా టోర్నమెంట్ మాత్రమే కాదు.. భారీ ఆర్థిక లావాదేవీలకు వేదిక. టోర్నమెంట్‌లో పాల్గొనడం ద్వారా జట్లకు ఐసీసీ, ఆసియా క్రికెట్ కౌన్సిల్ నుంచి భారీ మొత్తంలో ఆదాయం లభిస్తుంది. పాకిస్తాన్ మ్యాచ్‌ను బహిష్కరిస్తే వారికి రావాల్సిన కోట్ల రూపాయల ఆదాయం ఆగిపోతుంది. అంతేకాకుండా టోర్నమెంట్ నుంచి అర్ధాంతరంగా తప్పుకుంటే బ్రాడ్‌కాస్టర్లు, స్పాన్సర్లు, టోర్నమెంట్ ఆర్గనైజర్లతో కుదుర్చుకున్న ఒప్పందాలను ఉల్లంఘించినందుకు భారీ జరిమానాలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇది పీసీబీ ఆర్థిక పరిస్థితిని మరింత దిగజార్చే ప్రమాదం ఉంది.

2. అంతర్జాతీయంగా పరువు నష్టం

ఒక కీలకమైన మ్యాచ్ ను బహిష్కరించడం ద్వారా పాకిస్తాన్ ఇంటర్నేషనల్ క్రికెట్ లో తమ ప్రతిష్టను కోల్పోతుంది. ప్రపంచ దేశాల ముందు ఒక క్రమశిక్షణ లేని, అనవసరమైన వివాదాలను సృష్టించే జట్టుగా పాకిస్తాన్ పేరు పడుతుంది. భవిష్యత్తులో ఇతర జట్లు పాకిస్తాన్ తో ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడేందుకు వెనుకాడుతాయి. అంతే కాకుండా పెద్ద టోర్నమెంట్లలో పాకిస్తాన్‌ను భాగస్వామిగా తీసుకోవడానికి ఇతర క్రికెట్ బోర్డులు సంశయించవచ్చు. ఇది పాకిస్తాన్ క్రికెట్‌కు దీర్ఘకాలికంగా తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తుంది.


# రష్మిక ఖాతాలో మరో క్రేజీ ప్రాజెక్ట్..?




నేషనల్ క్రష్ రష్మిక మందన్న ఫాం గురించి ఎంత చెప్పినా తక్కువే. సౌత్ లో ఆమెకు తిరుగులేదు.. బాలీవుడ్ లో కూడా వరుస ప్రాజెక్ట్ లతో దూసుకెళ్తుంది. హిందీలో ఒకటి అర ఫ్లాపులు పడుతున్నా దాన్ని లెక్క చేయకుండా ఆఫర్లు ఇస్తున్నారు. లేటెస్ట్ గా షాహిద్ కపూర్ తో ఒక సినిమా ఫైనల్ అయినట్టు తెలుస్తుంది. కాక్ టైల్ 2 లో రష్మిక ఛాన్స్ అందుకుందని తెలుస్తుంది. ఆల్రెడీ ఆయుష్మాన్ ఖురానా సినిమాలో అమ్మడు నటిస్తున్న విషయం తెలిసిందే.ఇక రష్మిక మందన్న ఖాతాలో మరో క్రేజీ ప్రాజెక్ట్ చేరినట్టు టాక్. కోలీవుడ్ సూపర్ హిట్ ఫ్రాంచైజీ కాంచన నాలుగో మూవీగా కాంచన 4 వస్తుంది. ఈ సినిమాను లారెన్స్ డైరెక్ట్ చేస్తూ నటిస్తున్నారు. ఆల్రెడీ ఈ సినిమాలో బుట్ట బొమ్మ పూజా హెగ్డే నటిస్తుందని టాక్. ఆమెతో పాటు రష్మిక మందన్న కూడా ఉంటుందని అంటున్నారు. సినిమాలో ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్స్ లో రష్మిక మందన్న ఉంటుందట. సో సినిమాలో రష్మిక ఘోస్ట్ గా కనిపిస్తుందని టాక్.ఇప్పటికే రష్మిక మందన్న డిఫరెంట్ రోల్స్ తో ఆడియన్స్ ని మెప్పిస్తూ వస్తుంది. ఇప్పుడు అమ్మడు కాంచన 4 లో కొత్త రోల్ లో సర్ ప్రైజ్ చేయబోతుందట. ఐతే మేకర్స్ నుంచి అఫీషియల్ కన్ ఫర్మేషన్ లేకుండానే కాంచన 4 లో రష్మిక ఉంటుందని సోషల్ మీడియాలో హంగామా మొదలైంది.రష్మిక మందన్న నిజంగానే కాంచన 4 లో ఉందా లేదా అన్నది త్వరలో తెలుస్తుంది. ఏది ఏమైనా మిగతా హీరోయిన్స్ ఏమో ఛాన్స్ లు లేక ఖాళీగా ఉంటే రష్మిక మాత్రం ఒక దానికి మించి మరొకటి అనిపించేలా అవకాశాలతో అదరగొట్టేస్తుంది. రష్మిక సినిమాలో ఉంది అంటే సినిమా సక్సెస్ అన్నట్టేలా క్రేజ్ తెచ్చుకుంది. అందుకే ఆమె వెంట దర్శక నిర్మాతలు పడుతున్నారు. ఇక తెలుగులో రష్మిక మందన్న ది గర్ల్ ఫ్రెండ్ సినిమా పూర్తి చేసింది. నెక్స్ట్ విజయ్ దేవరకొండ రాహుల్ సంకృత్యన్ కాంబో మూవీలో అమ్మడు నటిస్తుంది. ఈ సినిమా పీరియాడికల్ స్టోరీతో వస్తుంది. తప్పకుండా విజయ్, రష్మిక కాంబోకి ఉన్న హిట్ సెంటిమెంట్ ని ఇది రిపీట్ చేస్తుందని అంటున్నారు.విజయ్, రష్మిక కూడా ఈ సినిమా కోసం తమ ఫుల్ ఎఫర్ట్ పెట్టేస్తున్నారట. ఇద్దరి మధ్య ఆల్రెడీ మంచి కెమిస్ట్రీ ఉంటుంది కాబట్టి సినిమా నెక్స్ట్ లెవెల్ లో ఉంటుందని చెప్పుకుంటున్నారు. సో ఇటు సౌత్ లో స్టార్ ఛాన్స్ లతో పాటు బాలీవుడ్ లో మంచి ఫాం కొనసాగిస్తూ రష్మిక ఫుల్ స్వింగ్ లో ఉంది.

# సైలెంట్ గా పని కానిచ్చేస్తున్న తారక్

ఎన్నో ఆశలు పెట్టుకుని బాలీవుడ్ ఎంట్రీ ఇస్తూ ఎన్టీఆర్ చేసిన వార్2 సినిమా బాక్సాఫీస్ వద్ద ఫ్లాప్ అవడంతో తారక్ కొంత కాలం పాటూ అన్నింటి నుంచి గ్యాప్ తీసుకున్నారు. ఇప్పుడు మళ్లీ అన్నింటినీ అధిగమించి, తన నెక్ట్స్ మూవీ షూటింగ్ లో జాయిన్ అయ్యారు తారక్. ఎన్టీఆర్ తన తర్వాతి సినిమా డ్రాగన్ ను కెజిఎఫ్, సలార్ ఫేమ్ ప్రశాంత్ నీల్ తో చేస్తున్న విషయం తెలిసిందే.ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ హైదరాబాద్ లో జరుగుతుండగా, లాస్ట్ వీక్ ఈ సినిమా షూటింగ్ ను చిత్ర యూనిట్ ఎలాంటి అనౌన్స్‌మెంట్ లేకుండానే తిరిగి మొదలుపెట్టినట్టు సమాచారం. అంతేకాదు, డ్రాగన్ కు సంబంధించి ఎలాంటి అప్డేట్స్ ను చిత్ర యూనిట్ వచ్చే ఏడాది జనవరి వరకు రిలీజ్ చేయడానికి రెడీగా లేదని సన్నిహిత వర్గాల నుంచి తెలుస్తోంది.అటు ప్రశాంత్ నీల్, ఇటు ఎన్టీఆర్ ఇద్దరూ కూడా డ్రాగన్ ను భారీ యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కించడంపైనే తమ దృష్టి పెట్టారని తెలుస్తోంది. ఈ సారి ఆడియన్స్ ను కచ్ఛితంగా మెప్పించేలా ఎన్టీఆర్ అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారట. వార్2 సినిమా ఎన్టీఆర్ కెరీర్ కు భారీ నష్టాన్ని కలిగించడంతో పాటూ డిస్ట్రిబ్యూటర్లకు బాగా నష్టాలను మిగిల్చింది.అందుకే ఈ సినిమా విషయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ముందు నుంచే తారక్ జాగ్రత్తపడుతున్నారని టాక్ వినిపిస్తోంది. ఇదిలా ఉంటే ఈ సినిమాలో మరికొన్ని సర్‌ప్రైజులు కూడా ఉంటాయని అంటున్నారు. డ్రాగన్ సినిమాలో కాంతార ఫేమ్ రిషబ్ శెట్టి గెస్టు రోల్ లో కనిపించనున్నారని సమాచారం. ఈ విషయంపై మేకర్స్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన లేనప్పటికీ ఎన్టీఆర్ తో తనకున్న బాండింగ్ వల్ల రిషబ్ ఈ క్యారెక్టర్ ను చేయడానికి ఒప్పుకున్నారని తెలుస్తోంది. రుక్మిణి వసంత్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాకు రవి బస్రూర్ సంగీతం అందిస్తుండగా మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాను నిర్మిస్తోంది.



# గురూజీ దృష్టిలో ఫ్లోరా పడుతుందా..?



బిగ్ బాస్ సీజన్ 9 లో సెలబ్రిటీ కేటగిరి కింద వచ్చింది ఫ్లోరా షైనీ అదే ఒకప్పుడు ఆశా షైనీగా అలరించింది ఈ అమ్మడు. తెలుగులో నువ్వు నాకు నచ్చావ్, నరసింహ నాయుడు సినిమాల్లో నటించి అలరించిన ఈ అమ్మడు కొన్ని సినిమాలు చేసింది కానీ అంత పాపులర్ అవ్వలేకపోయింది. ఆ తర్వాత బాలీవుడ్ లో సినిమాలు చేసినా లాభం లేదు. మధ్యలో కొన్నాళ్లు అడల్ట్ సినిమాలు చేసి కెరీర్ సాగించింది. ఇక ఆ తర్వాత ఏమైందో ఏమో కానీ ఇలా బిగ్ బాస్ సీజన్ 9 లో సర్ ప్రైజ్ చేసింది.బిగ్ బాస్ సీజన్ 9 లో ఫ్లోరా షైనీని చూసిన ఆడియన్స్ షాక్ అయ్యారు. అప్పుడు ఎంతో అందంగా అనిపించిన ఈ అమ్మడు ఇలా అయిపోయింది ఏంటని అనుకుంటున్నారు. ఐతే ఒకప్పటి హీరోయిన్స్ మీద త్రివిక్రం శ్రీనివాస్ గురి ఎప్పుడు ఉంటుంది. వాళ్లను తన సినిమాలతో రీ ఎంట్రీ ఇప్పిస్తాడు. సరైన పాత్రల్లో వారిని తీసుకొచ్చి సర్ ప్రైజ్ చేస్తాడు.అలా గురూజీ దృష్టిలో ఫ్లోరా షైనీ కూడా పడుతుందా లేదా అని చర్చిస్తున్నారు. ఎందుకంటే అమ్మడు చేసిన నువ్వు నాకు నచ్చావ్ సినిమాకు రైటర్ గా పనిచేశాడు త్రివిక్రం. సో కచ్చితంగా ఆమె గురించి త్రివిక్రం కి తెలియకుండా ఉండదు. అందుకే ఏదైనా సినిమాలో ఫ్లోరా షైనీకి మంచి రోల్ ఇస్తే మాత్రం తప్పకుండా ఆమె అలరిస్తుందని అనిపిస్తుంది.ఇక బిగ్ బాస్ హౌస్ లో ఫ్లోరా షైనీ సంజా గర్లానిల మధ్య గొడవ తెలిసిందే. ఫ్లోరాని ఫ్రీ బర్డ్ అన్న కారణంగా వీకెండ్ లో నాగార్జున ముందు పంచాయితీ పెట్టించింది. హౌస్ లో ఉన్నన్నాళు సంజనా వర్సెస్ ఫ్లోరా మధ్య ఈ డిస్టబెన్స్ కొనసాగేలా ఉంది. బిగ్ బాస్ సీజన్ 9 లో ఫ్లోరా షైనీ ఇంకాస్త మెరుగు పడాల్సి ఉందని లేకపోతే రాబోయే వారాల్లో ఆమె ఎలిమేషన్ తప్పదని అంటున్నారు.ఇక త్రివిక్రం సినిమాల విషయానికి వస్తే ప్రస్తుతం వెంకటేష్ తో ఒక సినిమా చేస్తున్నాడు. ఆ సినిమా నెక్స్ట్ సమ్మర్ రిలీజ్ టార్గెట్ పెట్టుకున్నారు. ఇక ఆ నెక్స్ట్ ఎన్ టీ ఆర్ తో ఒక మైథలాజికల్ మూవీ చేస్తున్నాడు త్రివిక్రం. ఆ సినిమాపై అంచనాలు నెక్స్ట్ లెవెల్ లో ఉన్నాయి. త్రివిక్రం శ్రీనివాస్ సినిమాల విషయంలో ఫ్యాన్స్ సూపర్ ఎగ్జైటెడ్ గా ఉన్నారు. వెంకీ మామతో ఇన్నేళ్ల తర్వాత సినిమా పడతం సూపర్ అనిపిస్తుండగా తారక్ సినిమా పాన్ ఇండియా సెన్సేషన్ అయ్యేలా ప్లాన్ చేస్తున్నారట.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM